RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 62 బుధవారం 15 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

## పోలవరం - బనకచర్ల అనుసంధాన

# లింకు ప్రాజెక్టు పై కేంద్రానికి తెలంగాణ లేఖ

- ఆ ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని నిలువరించాలని కేంద్రానికి తెలంగాణ లేఖ
- బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో వెల్లడి
- టెండర్, భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి
- రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు లేఖ



పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు జల శక్తి కార్యదర్శికి రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో ఆయన గుర్తు చేశారు.డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా, నిబంధనలు మరియు విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల అనుసంధాన - మిగతా 2 లో

# మాగంటి సునీతకు బీ ఫామ్

- రూ.40 లక్షల చెక్కును అందజేసిన కేసీఆర్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న సునీత
- ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ. 40 లక్షల చెక్కు అందజేత
- కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న నవీన్ యాదవ్



2 లో

# కారుకు పంక్చరై.. పనికి రాకుండా పోయింది..



2 లో

- అబద్ధాలకు అంబాసిడర్ కేటీఆర్ అని ఆరోపించారు
- గతంలో నచ్చని ఓట్లను తీసేసిన చరిత్ర బీఆర్ఎస్ ది అని మంత్రి సీతక్క ఆరోపించారు
- ప్రభుత్వ భూములను కబ్జాలు చేసిన ఘనులు బీఆర్ఎస్ నేతలు అని విమర్శించారు

## మావోయిస్టు పార్టీకి

# గట్టి ఎదురుదెబ్బ



- ఆయుధాలు వదిలేసిన మావోయిస్టు
- అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ లొంగుబాటు
- అగ్రనేత వేణుగోపాల్ లొంగుబాటు
- పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు వేణుగోపాల్ రావు
- ఆయనతో పాటు మరో 60 మంది కూడా లొంగుబాటు
- మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ఎదుట హాజరు
- పార్టీ విధానాలతో విభేదాల వల్లే ఈ నిర్ణయమని సమాచారం
- దివంగత నేత కిషన్‌జీకి వేణుగోపాల్ స్వయానా సోదరుడు

మావోయిస్టు అగ్రనేత, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను, అలియాస్ భూపతి పోలీసుల ఎదుట లొంగిపోయారు. 60 మంది మావోయిస్టులతో కలిసి ఆయన గడ్చిరోలి పోలీసులకు - మిగతా 2 లో

## హరియాణా ఐపీఎస్ మృతి కేసును దర్యాప్తు చేస్తున్న


# పోలీసు అధికారి ఆత్మహత్య

- పూరన్‌సింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి ఆత్మహత్య
- ఏడీజీపీ పూరన్ కుమార్ ఆత్మహత్య కేసులో సంచలన మలుపు
- మరో పోలీసు అధికారి ఆత్మహత్య.. చనిపోయే ముందు వీడియో రికార్డ్
- పూరన్ కుమార్ అవినీతిపరుడంటూ వీడియోలో తీవ్ర ఆరోపణలు
- పూరన్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్ గాంధీ
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన హర్యానా పోలీసులు



హరియాణా సీనియర్ ఐపీఎస్ పూరన్ సింగ్ ఆత్మహత్య కేసులో మరో మలుపు తిరిగింది. పూరన్‌సింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి ఆత్మహత్య చేసుకున్నారు. విచారణ బృందంలోని ఏఎస్ఐ సందీప్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రస్తుతం రోహ్‌తక్ సైబర్ సెల్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ, పూరన్‌సింగ్ ఆత్మహత్య కేసు విచారణ బృందంలో ఉన్నారు. అయితే, పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి.పూరన్ ఓ అవినీతి అధికారి అంటూ మూడు పేజీల సూసైడ్ నోట్ రాయడంతో పాటు సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పూరన్ ఓ అవినీతి అధికారి అంటూ సూసైడ్ లేఖలో సందీప్ ఆరోపించారు. అవినీతి కేసులో శిక్ష పడుతుందన్న భయంతోనే పూరన్ ఆత్మహత్య చేసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం - మిగతా 2 లో

# విశాఖలో గిగావాట్ స్కేల్ సామర్థ్యంతో గూగుల్ ఏఐ హబ్




- సుందర్ పిచాయ్ కీలక ప్రకటన
- విశాఖపట్నంలో గూగుల్ మొట్టమొదటి ఏఐ హబ్ ఏర్పాటు
- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అధికారికంగా వెల్లడి
- కొత్తగా అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన వసతులు
- భారత్‌లో ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడమే లక్ష్యం

టెక్నాలజీ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా విశాఖపట్నానికి భారీ గుర్తింపు లభించనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్, తమ మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దీనిపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియాలో స్పందించారు. భారతదేశంలో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కీలక ముందడుగు - మిగతా 2 లో

# ఏపీలో 'గూగుల్ ఏఐ హబ్'

- చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం
- విశాఖలో గూగుల్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు
- రూ.88,628 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- ఏపీ ప్రభుత్వంతో ఢిల్లీలో అవగాహన ఒప్పందం
- 1.88 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అంచనా
- భారత్‌లోనే తొలి 'గూగుల్ ఏఐ హబ్' విశాఖలో ప్రారంభం
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందాల మార్పిడి



ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రయత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. టెక్ దిగ్గజం గూగుల్.. విశాఖపట్నంలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం ఢిల్లీలో ఒక కీలక అవగాహన ఒప్పందం (ఎమ్ఓయూ) కుదుర్చుకుంది. తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరయ్యారు.ఈ ఒప్పందం ద్వారా గూగుల్ సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.88,628 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. 'గూగుల్ ఏఐ హబ్' పేరుతో ఏర్పాటయ్యే ఈ కేంద్రం, భారతదేశంలోనే మొట్టమొదటి కృత్రిమ మేధస్సు కేంద్రంగా నిలవనుంది. అమెరికా వెలుపల గూగుల్ నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే తదితరులు పాల్గొన్నారు.

- మిగతా 2 లో

# పల్లె పండగ 2.0తో

## గ్రామాల రూపురేఖలు మార్చేయాలి



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- పల్లె పండగ 2.0 కార్యక్రమంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష
- ఏపీ గ్రామీణ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం
- తొలి దశ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచన
- మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు కీలక దిశానిర్దేశం

ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవంతమయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.

- మిగతా 2 లో

# లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, ఆఫీసులపై సిట్ దాడులు



2 లో

- ఏపీ మద్యం కుంభకోణం కేసులో వేగవంతమైన దర్యాప్తు
- రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ సోదాలు
- హైదరాబాద్, బెంగళూరులోని నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు
- కీలక నిందితుడి వాంగ్మూలం ఆధారంగా దాడులు చేపట్టిన అధికారులు
- ఇది రాజకీయ కక్ష సాధింపేనని తీవ్రంగా ఖండించిన వైసీపీ నేతలు

# సంపాదకీయం

## అఫ్ఘాన్ మైత్రి



అఫ్ఘానిస్థాన్ విదేశాంగమంత్రి మనదేశంలో తొలిసారిగా కాలూనడమే కాక, ఢిల్లీలో కూచొని పాకిస్థాన్‌ను చెడామడా ఏకేయడం పాలకులకు సహజంగానే సంతోషం కలిగిస్తుంది. మాతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో తెలియకపోతే, నాటో, సోవియట్ యూనియన్, అమెరికాలని అడిగితెలుసుకో అంటూ మన పొరుగుదేశాన్ని ఉద్దేశించి ఆయన చేసిన హెచ్చరికలు విన్నవారికీ, చూసినవారికి తెగనచ్చేసి ఉంటాయి. వారం రోజుల భారత పర్యటనకు తాను ఉపక్రమించగానే, 'తెహ్రీక్ తాలిబాన్ పాకిస్థాన్' (టీటీపీ) స్థావరాలమీద పాకిస్థాన్ దాడులకు దిగడం, ఆ సంస్థ అధినేత నిర్మూలనే లక్ష్యంగా భీకరంగా విరుచుపడుతున్నట్టు పాక్ మీడియా చెప్పుకోవడం ముతాఖీకి కోపం తెప్పించింది. అఫ్ఘన్ల ధైర్యసాహసాలను పరీక్షించి, ప్రమాదంలో పడవద్దని పాకిస్థాన్‌ను హెచ్చరించడంతోపాటు, తమ గడ్డమీదనుంచి భారత వ్యతిరేక కార్యకలాపాలను ఏ మాత్రం అనుమతించబోమని కూడా ఆయన హామీ ఇచ్చారు. ఒక్క మహిళా పాత్రికేయురాలు కూడా లేని విలేఖరుల సమావేశంలో ఉభయదేశాల సంబంధాల గురించి అమీర్‌ఖాన్ ముత్తాఖీ ఎంతో చక్కని వ్యాఖ్యలు చేశారు, భారత్ తమకు ఎంతో ముఖ్యమైన, మిత్రదేశమని ప్రకటించారు. దాదాపు నాలుగేళ్ళ తరువాత భారత్ – అఫ్ఘాన్ మధ్య అత్యున్నతస్థాయి భేటీ జరిగింది. విదేశాంగమంత్రులు ఇద్దరూ కరచాలనాలు చేసుకున్నారు, చేయీచేయీ కలిపి ముందుకు సాగాలన్న లక్ష్యాన్ని ప్రకటించుకున్నారు. తాలిబాన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించకుండానే, కొద్దికాలంలోనే భారత్ చాలా దగ్గరైంది. ఇప్పుడు ఓ ఇరవై అంబులెన్స్‌లు, వైద్యపరికరాలు ఇవ్వడం వంటి సుహృద్భావ చర్యలను అటుంచితే, ప్రకృతివైపరీత్యాల్లో దానిని ఆదుకుంటూ, ఆహారధాన్యాలు, మందులు వంటివి అందిస్తూ, మూడు బిలియన్ డాలర్ల ప్రాజెక్టులను కూడా అక్కడ చేపడుతోంది. తాలిబాన్ పునరాగమనానికి ముందు, అష్రాఫ్ ఘనీ పాలనాకాలంలో అయితే వేలకోట్లు కుమ్మరించింది. ఇప్పుడు మరో ఆరు కొత్త ప్రాజెక్టులకు భారత్ సిద్ధపడటంతో పాటు, కాబూల్‌లో నామమాత్రంగా ఉన్న సాంకేతిక కార్యాలయాన్ని పూర్తిస్థాయి దౌత్యకార్యాలయంగా మార్చాలన్న నిర్ణయం బంధం మళ్ళీ బలపడుతోందనడానికి నిదర్శనం. అఫ్ఘానిస్థాన్ తన గనుల రంగాన్ని భారత కంపెనీలకు తెరవడం మరో మంచి పరిణామం. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల పహల్గాం దాడిని ఖండించడంతో పాటు, ఆపరేషన్ సిందూర్ సందర్భంలో సైతం అఫ్ఘానిస్థాన్ మనపక్షానే నిలిచింది. అఫ్ఘాన్‌లోని బగ్రాం వైమానిక స్థావరాన్ని తనకు అప్పగించని పక్షంలో తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని అమెరికా అధ్యక్షుడు తాలిబాన్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. ససేమిరా ఇచ్చేది లేదంటున్న తాలిబాన్‌ను రష్యా, చైనా, పాకిస్థాన్‌లతోపాటు భారత్ కూడా మొన్న మంగళవారం వెనకేసుకొచ్చింది. తాలిబాన్ ప్రభుత్వాన్ని రష్యా మాత్రమే గుర్తించింది. గుర్తించిందీ లేనిదీ ప్రపంచానికి చెప్పకుండా, రాయబారిగా ఒకరిని అనుమతించి, చైనా అతివేగంగా తాలిబాన్ ప్రభుత్వానికి ఇప్పటికే దగ్గరై, ఆర్థికంగా ప్రయోజనం పొందుతోంది. చైనా%-%పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్‌ను ఇక్కడివరకూ విస్తరించే ఆలోచనలోనూ ఉంది. మారుతున్న పరిణామాల నేపథ్యంలో తాలిబాన్‌ను దగ్గరచేసుకోవడం భద్రత రీత్యా ఎంతో ముఖ్యమని భారత్ గ్రహించింది. అఫ్ఘానిస్థాన్‌ను అమెరికా సైన్యం విడిచిపోగానే అతికొద్దిగంటల్లోనే తాలిబాన్ ఆ దేశాన్ని స్వాధీనం చేసుకోవడం, అంతా అల్లాదయ అంటూ అప్పటి పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆనందాశ్రువులు కురిపించడం తెలిసినవే. అయితే, గతంలో మాదిరిగా పాకిస్థాన్ చెప్పినట్లు తాలిబాన్ ఆడకపోవడంతో అనతికాలంలోనే అఫ్ఘాన్ – పాకిస్థాన్ మధ్య వ్యవహారం చెడింది. తాలిబాన్ ప్రోత్సాహంతోనే టీటీపీ విధ్వంసానికి పాల్పడుతోందని పాకిస్థాన్ ఆరోపణ. గత ఏడాది డిసెంబరులో ఉగ్రవాదులన్న ఆరోపణతో యాభైమంది అఫ్ఘన్లను పాకిస్థాన్ హతమార్చిన ఘటనను భారత్ తీవ్రంగా ఖండించి తాలిబాన్‌కు దగ్గరైంది. భద్రతామండలి ముత్తాఖీని ఉగ్రవాదిగా ప్రకటించి, ఆంక్షలు విధించిన నేపథ్యంలో, ఈ పర్యటనకోసం మన పాలకులు భద్రతామండలిమీదే ఒత్తిడితెచ్చి తాత్కాలిక మినహాయింపు సాధించారట. ఇక, తాలిబాన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించడమన్న ఆనవాయితీ కూడా త్వరలోనే తీరిపోవచ్చు.

## ఏపీలో 'గూగుల్ ఏఐ హబ్'

**మొదటిపేజీ తరువాయి – లక్షల ఉద్యోగాలు.. రాష్ట్రానికి ఆదాయం**

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతం లభించనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2028-2032 మధ్య కాలంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా రూ.10,518 కోట్లు అదనంగా సమకూరవచ్చని భావిస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ డేటా సెంటర్ రాకతో విశాఖ నగరం పూర్తిస్థాయి 'ఏఐ సిటీ'గా రూపాంతరం చెందనుంది. గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలే ఈ ఒప్పందానికి పునాది వేశాయి. ఈ డేటా సెంటర్‌తో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, టెలికమ్యూనికేషన్స్ వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి కూడా మార్గం సుగమం అవుతుంది. దీని ద్వారా రాష్ట్రానికి పన్నుల రూపంలో కొత్త ఆదాయ వనరులు ఏర్పడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

**మొదటిపేజీ తరువాయి** – తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

## విశాఖలో గిగావాట్ స్కేల్ సామర్థ్యంతో గూగుల్ ఏఐ హబ్

**మొదటిపేజీ తరువాయి** – వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్, "విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న గూగుల్ తొలి ఏఐ హబ్ ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకోవడం చాలా సంతోషంగా అనిపించింది. ఇవాళ జరిగింది ఒక చారిత్రాత్మక పరిణామం" అని పేర్కొన్నారు. ఈ హబ్ కేవలం ఒక కార్యాలయంగా కాకుండా, అత్యంత శక్తివంతమైన సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని వివరించారు. ఈ ఏఐ హబ్ ద్వారా గిగావాట్ స్థాయి కంప్యూటింగ్ సామర్థ్యం, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన మౌలిక సదుపాయాలను ఒకేచోట అనుసంధానించనున్నట్లు సుందర్ పిచాయ్ తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా గూగుల్ తమ అత్యాధునిక టెక్నాలజీని భారతీయ సంస్థలకు, వినియోగదారులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడంతో పాటు, ఆర్థిక వృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గూగుల్ తీసుకున్న ఈ నిర్ణయంతో విశాఖ నగరం గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో కీలక స్థానాన్ని సంపాదించుకోనుంది.ం

## పోలవరం - బనకచర్ల అనుసంధాన లింకు ప్రాజెక్టు పై కేంద్రానికి తెలంగాణ లేఖ

**మొదటిపేజీ తరువాయి** – ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు. ఈ విషయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం – బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని, టెండర్ ప్రక్రియ మరియు భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని కోరారు.

# లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, ఆఫీసులపై సిట్ దాడులు

**మొదటిపేజీ తరువాయి** – ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి లక్ష్యంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దూకుడు పెంచింది. మంగళవారం ఉదయం హైదరాబాద్, తిరుపతి, బెంగళూరులోని ఆయన నివాసాలు, కార్యాలయాలపై నాలుగు సిట్ బృందాలు ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నివాసంలో మిథున్ రెడ్డిని అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో సుమారు రూ. 3,200 కోట్లకు పైగా అవినీతి జరిగిందని సిట్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ కుంభకోణంలో మిథున్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అధికారులు కీలక పత్రాలు, ఆర్థిక లావాదేవీల రికార్డులు, ఎలక్ట్రానిక్ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో



మిథున్ రెడ్డిని జూలైలో అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు తరలించగా, ఆ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు విచారణలో భాగంగా గతంలోనూ విచారించారు. సిట్ దాఖలు చేసిన 300 పేజీల చార్జ్‌షీట్‌లో మిథున్ రెడ్డిని నాలుగో నిందితుడిగా (ఏ-4) చేర్చారు. మరోవైపు, ఈ దాడులను వైసీపీ తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని, చంద్రబాబు ప్రభుత్వం ప్రతిపక్ష నేతలను వేధిస్తోందని ఆ పార్టీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, పెర్ని నాని, అంబటి రాంబాబు తదితరులు ఆరోపించారు. మిథున్ రెడ్డి తన ఆస్తులన్నింటినీ ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారని, ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని వారు స్పష్టం చేశారు. తాము న్యాయస్థానాల్లో పోరాడి నిజం నిరూపిస్తామని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మిథున్ రెడ్డి ఇటీవల కేంద్ర హోంమంత్రికి లేఖ రాయడం, అమెరికా పర్యటనకు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేయడం వంటి పరిణామాల నడుమ ఈ సోదాలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# హరియాణా ఐపీఎస్ మృతి కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి ఆత్మహత్య

**మొదటిపేజీ తరువాయి** – తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు సందీప్ లేఖలో రాశారు. రోహ్‌తక్-పానీపట్ రోడ్డులోని పంట పొలాల్లోని ఓ గది దగ్గర సందీప్ కుమార్ మృతదేహం అనుమానాస్పదంగా లభ్యమైంది. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆత్మహత్యకు ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోను పరిశీస్తున్నట్లు చెప్పారు. "సందీప్ చాలా నిజాయితీ, నిబద్ధతో పనిచేసే వ్యక్తి. ఆయన మృతదేహం పంట పొలాల్లోని ఓ గదిలో లభ్యమైంది. ఫోరెన్సిక్? టీమ్?ను ఘటనా స్థలానికి పిలిచాం. దీనిపై దర్యాప్తు చేపట్టాం. ప్రస్తుతం ఆయన సైబర్? సెల్?లో పని చేస్తున్నారు. కాగా, అంతకుముందు ఆత్మహత్య చేసుకున్న హరియాణా అధికారి పూరన్‌కుమార్ కుటుంబ సభ్యులకు వెంటనే న్యాయం చేయాలని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. చండీగఢ్ వెళ్లిన ఆయన, పూరన్‌కుమార్ భార్య, తల్లి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వ ఉద్యోగం చేసే ఉన్నతాధికారే వివక్షకు గురికావడం దాన్ని తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని రాహుల్‌గాంధీ అన్నారు. పూరన్‌కుమార్ కుటుంబసభ్యులకు హామీ ఇచ్చిన మేరకు ఆయన ఆత్మహత్యకు బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. 2001 బ్యాచ్ హరియాణా క్యాడర్‌కు చెందిన పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో చెప్పారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపింది. అర్ధరాత్రి డీజీపీకి ఫోన్ చేసి సెలవుపై వెళ్లాలని ఆదేశించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఆయన స్థానంలో ఐపీఎస్ ఓం



ప్రకాశ్ సింగ్‌కు హరియాణా డీజీపీగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ కేసు దర్యాప్తునకు చండీగఢ్ పోలీసులు ఆరుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది ప్రభుత్వం.

# మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ



**మొదటిపేజీ తరువాయి** – లొంగిపోయినట్లు ఛత్తీస్‌గఢ్ ఉపముఖ్యమంత్రి విజయ్‌శర్మ తెలిపారు. మావోయిస్టు నేతలు జనజీవన స్రవంతిలో కలవడాన్ని స్వాగతిస్తున్నామని, అలా చేయకుంటే సాయుధ దళాలు సరైన పద్ధతిలో జవాబిస్తాయని విజయ్‌శర్మ పేర్కొన్నారు. నక్సలిజం అంతం కావాలని బస్తర్ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. 1970లో మల్లోజుల మావోయిస్టు పీపుల్స్ గ్రూప్‌లో చేరారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్ జీకి ఈయన తమ్ముడు. పార్టీ విధివిధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన మల్లోజుల తలపై ఆరు కోట్లకు పైగా నజరానా ఉంది. ఇటీవలే కాల్పుల విరమణ, శాంతి చర్చల పేరుతో ఈయన అభయ్ పేరుతో కరపత్రాలు విడుదల చేశారు.

**మల్లోజులు లేఖను వ్యతిరేకించిన హిడ్మా, దేవ్‌జీ!**

ఆయుధాలు వదిలేసి శాంతి చర్చలకు వెళ్లాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లో మల్లోజుల ఓ లేఖను విడుదల చేశారు. అందుకు మావోయిస్టు పార్టీ నార్త్ బస్తర్ డివిజన్ కమిటీ కూడా మద్దతిచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మల్లోజులు విడుదల చేసిన లేఖను హిడ్మా, దేవ్‌జీ వ్యతిరేకించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఇంతకాలం పార్టీ చేసిన తప్పులకు, ఉద్యమం ఓడిపోకుండా కాపాడలేకపోయినందుకు బాధ్యత వహిస్తూ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా క్షమాపణలు కోరుతున్నానని పేర్కొంటూ మరో లేఖను విడుదల చేశారు. అందులో "ఇంత నష్టానికి, ఇన్ని బలిదానాలకు దారితీసిన విప్లవోద్యమ బాధ్యతల్లో కొనసాగడానికి తాను అర్హుడిని కాదని భావిస్తున్నా. ప్రస్తుతం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఈ నిర్ణయం సరైంది కాదని భావించవచ్చు. కానీ పరిస్థితులు దీన్ని అనివార్యం చేశాయి. వందల మంది మావోయిస్టులను కోల్పోతున్న పరిస్థితుల్లో మిగిలిన వారినైనా కాపాడుకోవాలి. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం తప్ప మరో దారి లేదు" అని మల్లోజుల తన లేఖలో తెలిపారు. మల్లోజుల లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి స్పందించారు. "2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించాలనే లక్ష్యం నెరవేరుతుందని, ఛత్తీస్‌గఢ్ అంతటా ముఖ్యంగా బస్తర్ ప్రాంతంలో వేగవంతమైన అభివృద్ధి జరుగుతుందని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు. ఈ విషయంపై ఛత్తీస్‌గఢ్ ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ కూడా స్పందించారు. "బస్తర్ ప్రజలు నక్సలిజాన్ని అంతం చేయాలని నిర్ణయించుకున్నారు. సంవత్సరం క్రితం ఒక మహిళా పొలిట్ బ్యూరో సభ్యురాలు లొంగిపోయింది. నేడు ఆమె భర్త, పొలిట్ బ్యూరో సభ్యుడు కూడా జన జీవన స్రవంతిలో కలిశారు. ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి కలిసేవారిని వారిని మేం స్వాగతిస్తాం. అలా చేయని వారికి సాయుధ దళాలు సరైన పద్ధతిలో జవాబు ఇస్తాయి." అని తెలిపారు.

**2026 మార్చి 31 నాటికి మవోయిస్టులను తుది ముట్టిస్తామన్న అమిత్‌షా!**

కాగా 2026 మార్చి 31 నాటికి మవోయిస్టులను తుది ముట్టిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇదివరకే ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వాల నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఆపరేషన్ కగార్‌ను ముమ్మరం చేశారు. మవోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ముందుకు సాగారు.

## మాగంటి సునీతకు బీ ఫామ్



**మొదటిపేజీ తరువాయి** – జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీతకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. ఎన్నికల వ్యయం కోసం పార్టీ తరపున రూ. 40 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాగంటి సునీతతో పాటు ఆమె కుమార్తె, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తున్నారు. బీజేపీ తమ పార్టీ తమ అభ్యర్థిని ఇంకా ప్రకటించాల్సి ఉంది. జూబ్లీహిల్స్‌లో నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ప్రస్తుత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

## కారుకు పంక్చరై.. పనికి రాకుండా పోయింది



**మొదటిపేజీ తరువాయి** – మాజీ మంత్రి కేటీఆర్ గొప్ప లీడర్ కాదు.. తప్పు లీడర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. అబద్ధాలకు అంబాసిడర్ కేటీఆర్ అని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2023 ఎన్నికల్లో కూడా ఆ ఓట్లు ఉన్నాయని ఆమె తెలిపారు. అవి దొంగ ఓట్లయితే దానికి కారణం మీరే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నచ్చని ఓట్లను తీసేసిన చరిత్ర బీఆర్ఎస్ ది అని మంత్రి సీతక్క ఆరోపించారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేసిన ఘనులు బీఆర్ఎస్ నేతలు అని విమర్శించారు. ప్రస్తుతం కారుకు పంక్చర్ అయింది. పనికి రాకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నది కాంగ్రెస్. ఇళ్లు ఇస్తామని మోసం చేసింది బీఆర్ఎస్ అని అన్నారు. బీసీ జీవో ఆగినందుకు బీఆర్ఎస్ నేతలు సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోండి. మంత్రులం అందరం కలిసే ఉన్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

**ఐక్లౌడ్ పాస్‌వర్డ్ ఇవ్వాల్సిందే.. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు ఆదేశం**

**పాస్‌వర్డ్ మర్చిపోయాను అంటే కుదరదు.. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు స్పష్టం**

**సిట్ పిలిచినప్పుడు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పాస్‌వర్డ్ రీసెట్ చేయాలని సూచన**

**ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టుకు తెలిపిన తెలంగాణ ప్రభుత్వం**

**తదుపరి విచారణ వరకు ప్రభాకర్ రావు అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కొనసాగింపు**



తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన తన ఐక్లౌడ్ సహా ఇతర క్లౌడ్ ఖాతాల ఐడీ, పాస్‌వర్డ్‌లను ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) తప్పనిసరిగా అందించాలని మంగళవారం స్పష్టం చేసింది. ఈ కేసులో ఆయన అరెస్ట్‌పై మధ్యంతర రక్షణను పొడిగిస్తూనే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ఆదేశించింది. తాను తన ఐక్లౌడ్ ఖాతా పాస్‌వర్డ్‌ను మర్చిపోయానని, అది చాలా పాతదని ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం, సిట్ ఎప్పుడు పిలిచినా ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పాస్‌వర్డ్‌ను రీసెట్ చేసి, యాక్టివేట్ చేయాలని ఆదేశించింది. విచారణ బృందానికి అవసరమైన పూర్తి సమాచారాన్ని అందించాలని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించకపోవడం వల్ల కేసులో పురోగతి లేదని తెలిపారు. ఆయన తన డివైజ్‌లను ఫార్మాట్ చేసి కీలకమైన ఎలక్ట్రానిక్ ఆధారాలను నాశనం చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఈ ఆరోపణలను ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది డి.ఎస్. నాయుడు ఖండించారు. తన క్లయింట్ వ్యక్తిగత ఐక్లౌడ్ పాస్‌వర్డ్ మినహా అడిగిన అన్ని వివరాలనూ సిట్‌కు ఇచ్చారని, ఇప్పటికే 11 సార్లు విచారణకు హాజరై 18 గంటల పాటు ప్రశ్నలకు సమాధానమిచ్చారని తెలిపారు. భద్రతా నిబంధనల ప్రకారమే డిపార్ట్‌మెంట్ కంప్యూటర్ నిపుణులు డేటాను తొలగించారని, అందులో తన క్లయింట్ పాత్ర లేదని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభాకర్ రావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, జర్నలిస్టులు, చివరికి న్యాయమూర్తుల ఫోన్లను కూడా అక్రమంగా ట్యాపింగ్ చేసిందన్నది ప్రధాన ఆరోపణ. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేసి అమెరికా వెళ్లారు. ఈ కేసు వెలుగులోకి రావడంతో ఆయన పేరు నిందితుల జాబితాలో చేరింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో జూన్ 8న భారత్‌కు తిరిగి వచ్చి విచారణను ఎదుర్కొంటున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 15-10 - 2025

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యెన్నం రాంరెడ్డికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఘన నివాళి

కాంగ్రెస్ నేత రాంరెడ్డి మరణం తీరని లోటు – ఎమ్మెల్యే సంతాపం

రాంరెడ్డి సేవలు చిరస్మరణీయం – జడ్చర్ల ఎమ్మెల్యే

రాంరెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు.



**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్ :** మిడ్జిల్ మండలంలోని వేలుగొమ్ముల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యెన్నం రాంరెడ్డి గారు అనారోగ్యంతో మృతి చెందడంతో, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి వారి నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ "యెన్నం రాంరెడ్డి పార్టీ పట్ల నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసిన సీనియర్ నాయకులు. ఆయన పార్టీ కోసం చేసిన కృషి చిరస్మరణీయం. ఆయన మరణం కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటు," అని అన్నారు. తరువాత ఆయన యెన్నం రాంరెడ్డి పాల్గొన్నారు. అంతిమయాత్రలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు



**తెలంగాణ సేన :** యాదాద్రి భువనగిరి జిల్లా కైలాసపురం, కాచారం శ్రీ శ్రీ రేణుక బసవలింగేశ్వర వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లో మంగళ వారం అభిషేకాలు కుంకు మార్చన ప్రత్యేక పూజలు జరిపారు తూర్పు గూడెం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ పూజారి సూదగాని సూర్యం శ్రీవాణి. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గజ్వేల్ ఆర్యవైశ్య ప్రముఖుడు సినీ నిర్మాత సామ శ్రీధర్ , భువనగిరి ప్రముఖ వ్యాపారవేత్త దాచా లక్ష్మీనరసయ్యగుప్త ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా భువనగిరి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వాణిజ్య విభాగం అధ్యక్షులు కుక్కుటపు చంద్రశేఖర్ గుప్త పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం హాజరైన భక్తులకు మొరం శెట్టి నాగరాణి శ్రీనివాస్ సిద్దిపేట వాస్తవ్యు ల సహకారంతో శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ గురువర్యుల పేరుతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆత్మకూరు మండల శాలివాహన నాయకులు ఎన్ సుధాకర్ అనిత దంపతులు, పనికి ఆహార పథకం ఉపాధి హామీ అధికారి ఏం వెంకటేష్ స్వర్ణలత దంపతులు, భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు సాల్వేర్ ఉపేందర్ హరే రామ హరే కృష్ణవిద్యాలయం భోగ పాండురంగం ,రఘునాథపురం మార్కండేయ సంఘ నాయకులు భోగ వెంకటేష్, ఆలేరు వాస్తవ్యులు వాసాల ఆంజనేయులు, సినీ సహనిర్మాత కాసం రాములు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బౌద్ధమత స్వీకార దినోత్సవం సందర్భంగా జోగిపేటలో ఘన నివాళి..




**తెలంగాణ సేన న్యూస్ :** అక్టోబర్ (14:) /అందోల్ నియోజకవర్గం జోగిపేట, లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు 1956 నవంబర్ 10న బౌద్ధ మతాన్ని స్వీకరించిన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నాడు జోగిపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు మొగులయ్య, మల్లేశం, సంజీవయ్య లు మాట్లాడుతూ, భారతదేశంలో హిందూ మతంలో ఉన్న కులవ్యవస్థ రూపాన్ని నిర్మూలించడంకోసం అంబేద్కర్ గారు నాగపూర్ పట్టణంలో బౌద్ధమతాన్ని స్వీకరించారని గుర్తు చేశారు. 1956 నవంబర్ 10న జరిగిన ఈ మార్పు సమయంలో, ఒక్క అంబేద్కర్ పిలుపుతో సుమారు ఆరు లక్షల మంది బౌద్ధ మతాన్ని స్వీకరించారని వారు తెలిపారు. అంబేద్కర్ గారు "కులమతాలకు సంబంధం లేకుండా అన్ని మానవులూ సమానమే" అనే భావజాలాన్ని చాటారని, అందుకే రాబోయే రోజుల్లో బౌద్ధమతాన్ని గ్రామస్థాయిలో విస్తరించాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో బౌద్ధతత్వాన్ని వ్యాప్తి చేసి బహుజనులందరినీ హైక్యం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్గల్ల పోచయ్య, రాజు మహేష్, పరిపూర్ణ, పద్మారావు, కుమార్, బట్ట నరసింహులు, అరవింద్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.


# సమాజాంలో మార్పు అనేది యువకులు ద్వారానే సాధ్యం

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత , గందసిరి వేణు




**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన అక్టోబర్ 14 :** తెలంగాణ జాగృతి యూత్ ఫెడరేషన్ రాష్ట్రనాయకులకు, జిల్లాల నాయ కులకు నియామక పత్రాలు అందజేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మహబూబాబాద్ టిజెవైఎఫ్ జిల్లా అధ్యక్షులుగా సంగెం హర్షిత్ నియామకం ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.సమాజంలో మార్పు అనేది యువత ద్వారానే సాధ్యమవుతుంది. ఏదైనా మార్పు కావాలని భావిస్తే అది సాధించే వరకు యువత వదిలిపెట్టదు. తెలంగాణ ఉద్యమంలో గానీ స్వాతంత్ర ఉద్యమంలో గానీ యువతదే, కీలక, పాత్ర, తెలంగాణలో ఒక మంచి సమాజాన్ని నెలకొల్పేందుకు మేము,ప్రయత్నిస్తున్నాం,అందులో యువతది కీలక పాత్ర ఉండాలని నేనుభావిస్తున్నా, కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న వారు మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని కోరుతున్నా.ఈ సందర్భంగా సంగం హర్షిత్ మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన నలమాస శ్రీకాంత్ కి, అలవాలా జితేందర్ కి, తెలంగాణ జాగృతి మహబూబాబాద్ జిల్లా వ్యవస్థాపక సభ్యులు గంధసిరి వేణుకి కృతజ్ఞతలు తెలుపుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతని అప్పుచెప్పిన కల్వకుంట్ల కవితక్క కి శివారెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంబీబీఎస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం



**ముధోల్:14అక్టోబర్ (తెలంగాణ సేన న్యూస్) :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు చెందిన సిరిగిరి సౌమ్య అనే విద్యార్థిని ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ లో సీటు సాధించింది. మంగళవారం బాల్య మిత్రులు,గ్రామస్తులు ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థిని సౌమ్యకు వేద పండితులు ప్రణీత్ మహారాజ్ ఆశీర్వచనాలతో పూజలను జరిపించి ఘనంగా శాలువాతో సన్మానించారు. మరిన్ని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థిని అభినందించి మిఠాయిలను తినిపించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు పోతన్న యాదవ్, శంకర్, ఫరూక్,భీమన్న తోపాటు తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలల హక్కుల ప్రజా వేదిక



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 14 :** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 సంవత్సరాల వయసుగల విద్యార్థులకు 33 రంగాలలో ప్రతిభ కలిగిన వారికి రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు ప్రధానం చేస్తున్నట్టు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు విద్యార్థులు దరఖాస్తు చేసే వివిధ రంగాలు.దేశభక్తి పాటలు, భరతనాట్యం, గిటార్, కీబోర్డు ప్లేయింగ్, ఫ్లూటు, పర్వతాహోరన, యోగా, చిత్రలేఖనం, కార్టూన్స్, కవిత్వం, జానపద నృత్యం, జానపద పాటలు, మిమిక్రీ , మ్యాజిక్, సైకిలింగ్ ,వాలీబాల్, కబడ్డీ, కోకో ,బ్యాట్మెంటన్, చెస్, ఫుట్బాల్, రన్నింగ్, జాతీయ సమైక్యత శిబిరం.. కరాటే, కూచిపూడి, కోలాటం, తబలా, బతుకమ్మ, స్విమ్మింగ్, బాస్కెట్బాల్, స్కిటింగ్, .టెన్నిస్ మరియు అర్చరి ఈ రంగాలలో నైపుణ్యం గల విద్యార్థులకు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా మా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు దరఖాస్తు చివరి తేదీ 5.11.2025 రోజు వరకు సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించబడును కావున నైపుణ్యం గల విద్యార్థులు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు పాటు బయోడేటా దరఖాస్తు దారిని ఫోటో జత చేసి వారి దరఖాస్తును పోస్ట్ ద్వారా స్వీకరించబడును ఈ అడ్రస్ కు వలస సుభాష్ చంద్ర బోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక ఇంటి నెంబర్ 2-92 గ్రామము. కూరెల్ల. మండలం కోహెడ. జిల్లా సిద్దిపేట .పిన్ నెంబర్ 505473 పంపించగలరు ప్రతిభగల విద్యార్థులను కోరుచున్నాము వారి వెంట కరీంనగర్ జిల్లా బాలల హక్కుల ప్రజా వేదిక సమన్వయకర్త బైరి చంద్రశేఖర్ మంచికట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సమాజం అభివృద్ధి ధ్యేయం

– దుర్గా ప్రసాద్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గా పోటీ చేస్తున్న తలకొక్కుల దుర్గా ప్రసాద్,

ఉపాధ్యక్షులుగా తుమ్మ నర్సింలు



**తెలంగాణసేన :** ప్రధాన కార్యదర్శి గాడిపల్లి విజయ్ కుమార్, కోశాధికారి సూరం లింగం, సహాయ కార్యదర్శి పాశికంటి శ్రీనివాస్ మంగళ వారం గజ్వేల్ అంగడిపేట్ హనుమాన్ దేవాలయం ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఆదివారం జరగబోయే పద్మశాలి సంఘం ఎన్నికల్లో కప్పు సాసర్ గుర్తుకు ఓటు వేసి మా ప్యానల్ అఖండ విజయం సాధించే విధంగా పద్మశాలి సమాజం సహకరించాలని కోరుకుంటూ, అందర్నీ కలుపుకొని అందరి సహాయ సహకారాలు తీసుకుంటూ, పద్మశాలి సమాజం అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, పద్మశాలి సంఘం భవనం పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి, పద్మశాలి నిరుపేదలకు అండగా ఉంటూ, ఎవరికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండే విధంగా ఉంటానని మీ అమూల్యమైన ఓటు మాకు వేసి ఆశీర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాముని మురళి, తుమ్మ శ్రీనివాస్, డాక్టర్ సత్యనారాయణ, తుమ్మ శ్రీనివాస్, దేవసాని వెంకటరమణ, మచ్చ వెంకట్, జక్కుల శ్రీనివాస్, మల్లేశం, చెలుముల నర్సింలు, దీకొండ వెంకటేశం, వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో దేవేందర్ రెడ్డి





**బాసర :అక్టోబర్ 14 :తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా :బాసర మండల పరిధిలోని లబ్ది గ్రామమం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మండల ఎంపీడీవో అధికారి దేవేందర్ రెడ్డి . ఎంపీ ఓ గంగా సింగ్ ఉన్నారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ .బాసర మండలం లబ్ది గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 30 మంజూరు అయినాయి వీటిలో బేస్మెంట్స్ నిర్మాణం పూర్తి చేసినారు. వీరందరికీ బేస్మెంట్ నిర్మాణము పూర్తిచేసిన వారం రోజుల్లో వెంటవెంటనే వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ కావడం జరుగుతాయి. కావున అందరూ లబ్దిదారులు వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలిపారు. ప్రతి లబ్ధిదారులకు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలాజీ బేస్మెంట్ నిర్మించిన అనంతరం ఫోటో క్యాప్చర్ చేయబడును, తదుపరి హౌసింగ్ ఏఈ ఫొటో క్యాప్చర్ చేస్తారు అని అదేవిధంగా లబ్ధిదారు వారి ఫోన్లో యాప్ ద్వారా కూడా స్వయంగా బేస్మెంట్ ఫొటో క్యాప్చర్ చేసే అవకాశం కూడా ఉన్నది. కావున అందరూ లబ్ధిదారులు వారి యొక్క ఇందిరమ్మ ఇంటి నిర్మాణములను త్వరితగతిన పూర్తి చేసుకోవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలాజీ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బీమా తప్పనిసారి

అధ్యక్షులు తీగల వెంకటేష్ గౌడ్





**ముధోల్:14జనవరి(తెలంగాణ సేన న్యూస్) :** ఆరుగాలం కష్టించి పంటలను సాగు చేసే రైతులకు బీమా తప్పనిసారిగా చేసుకోవాలని పీఏసీఎస్ అధ్యక్షులు తీగల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఇటీవలే మండలంలోని తరోడ ,బోరిగాం గ్రామాలకు చెందిన బోయికర్ దత్తు, జాజికర్ బాబులు మరణించారు. దీంతో వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట రుణాల తీసుకోని, ఎల్ఐసి బీమా కింద సంవత్సరానికి రూ.803 చెల్లించాలన్నారు. బీమా కుటుంబానికి ఎంతో భరోసాగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమేనేజర్ రీచా రాణి, డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, సీఈవో లు సాయరెడ్డి, నాగేశ్వరరావు తోపాటు నాగభూషణ్ తదితరులున్నారు

# ఏజెంట్స్ నెంబర్ రింగ్ లేనిదే జిల్లా రవాణాదికారి కార్యాలయంలో పనికి జరగట్లే...

ఎసిబి దాడులు నిర్వహించిన తీరు మార్చుకొని అధికారులు

అధికారి కోసం గంటలు తరబడి క్యూలో నిల్చొవాలి

ఏజెంట్స్ ద్వారా పోయే వారికి ఎలాంటి కండిషన్లు ఉండవు








**మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సేన అక్టోబర్ 14:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రవాణా అధికారి కార్యాలయంలో ఎన్నిసార్లు ఏసీబీ దాడులు నిర్వహించిన కూడా మారని అధికారుల పని తీరు ఏజెన్సులను ఇష్టానుసారంగా పెట్టుకొని వారిచ్చే అప్లికేషన్ మీద నెంబర్ రింగ్ వెయ్యందే పనులు కావు అధికారులు కూడా నెంబర్ రింగ్ లేనిదే పని చేయాని పరిస్థితి జిల్లా అధికారి ఇదంతా కనుసైగల్లో నడుస్తుందని బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. జిల్లా అధికారితో పాటు అందులో పని చేసే సిబ్బంది కూడా మొత్తం రోజుకు లక్షల రూపాయల్లో చేతులు మారుతున్నాయని, రిజిస్ట్రేషన్ కొచ్చే వాహనాదారులు చర్చించుకోవడం జరుగుతుంది. కనీసం మంచినీరు కూడా సమకూర్చాని పరిస్థితి ఆఫీసులో ఉంది. ఇష్టానుసారంగా ఏజెంట్లను పెట్టుకొని అక్రమ పద్ధతిలో అక్రమ దానాన్ని కూడబెడుతున్న అధికారులపై మరోసారి ఏసీబీ దాడులు నిర్వహించాలని మహబూబాబాద్ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# భారతీయ కిషన్ సంఘ్ ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

సోయా కొనుగోలు కేంద్రాల కోసం రైతులు పాదయాత్ర





**బాసర:అక్టోబర్ 14 :తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా: బాసర లో అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భారతీయ కిసాన్ సంఘ్ (%దీఖా%) ఆధ్వర్యంలో బాసర, ముధోల్, తానుర్, భైంసా మండలాల రైతులు ప్రభుత్వ తీరుకు నిరసనగా ర్యాలీ చేపట్టారు. వరదలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, సోయా పంట చేతికి వచ్చిందని, సరైన మద్దతు ధర ఇవ్వకుండా ప్రతి పంటకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, రైతులను ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, అధికారులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా చలనం లేదని, మండిపడ్డారు. అనంతరం పాదయాత్ర చేస్తూ బిదిరెల్లి చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ముధోల్ లోని పశుపతినాత్ శివాలయం లో బసచేసి ఈరోజు ఉదయం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తపరచనున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులందరినీ ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనను వ్యక్తపరుస్తామని భారతీయ కిసాన్ సంగ్ నాయకులు హెచ్చరించారు..

# బాసర అమ్మవారి సన్నిధి హుండీ లెక్కింపు

అమ్మవారి ఆదాయం 81 లక్షలు





**తెలంగాణ సేన అక్టోబర్ 14 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా : బాసర పవిత్రమైన పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి హుండీ మంగళవారం సరస్వతి అమ్మవారి 83 రోజుల ఆలయ హుండీ లెక్కింపు చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆదిలాబాద్ జిల్లా వ్యవస్థాపక ధర్మకర్త శరత్ పాఠక్ 83 రోజుల హుండీ ఆదాయం ఈ క్రింది విధంగా సమకూరినది నగదు ఎనభై ఒక్క లక్షల అరవై తొమ్మిది వేల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే (81,69,099/-)మిశ్రమ బంగారం 91గ్రా??500 మిల్లీ గ్రా మిశ్రమ వెండి 03కి??500 గ్రా.లు విదేశీ కరెన్సీ 79నోస్ నోట్లు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో %ఖ%. అంజనా దేవి ఏఈఓ సుదర్శన్ దేవస్థాన పర్యవేక్షకులు శివరాజ్ దేవస్థాన వైదిక/పరిపాలనా సిబ్బంది, టిజిబి బ్యాంక్ సిబ్బంది, బాసర పోలీసు సిబ్బంది, దేవస్థాన హెూం గార్డ్స్ వాగ్దేవి సొసైటి సభ్యులు మరియు శ్రీ రాజరాజేశ్వర సేవా ట్రస్ట్ కామారెడ్డి నిజామాబాద్, నిర్మల్ జిల్లాల వార్లతో పాటు భక్తులు పాల్గొన్నారు

# పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి

– డిడబ్ల్యూఓ సరస్వతి






**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 14 :** పోషణ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున ఐసిడిఎస్, హుజురాబాద్ ప్రాజెక్టు పరిధి మరియు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల మూడు నుండి ఐదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డిడబ్ల్యూఓ సరస్వతి మాట్లాడుతూ... పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. శరీరానికి ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్, కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలు అవసరమన్నారు. ప్రతిరోజు మనం వాడుతున్న ప్లాస్టిక్ ను తగ్గించి, పర్యావరణాన్ని రక్షించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, సీజనల్ వ్యాధులు, న్యూట్రిషన్, జంక్ ఫుడ్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ లపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అదేవిధంగా ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, ఏసిపి వి మాధవి, మునిసిపల్ కమిషనర్ కే సమ్మయ్య, సిడిపిఓ సుగుణ, ఏసిడిపిఓ ప్రవళిక, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎన్ నారాయణరెడ్డి, డాక్టర్ మౌనిక, మున్సిపాలిటీ మేనేజర్ భూపాల్ రెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్లు పద్మ, రమ, శ్యామల, శిరీష, స్వరూప, జ్యోతి, పోషణ అభియాన్ న్ బ్లాక్ కో ఆర్డినేటర్ కె నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న దర్శనాలపై ప్రభుత్వ నిర్ణయానికి బీజేపీ స్వాగతం

## బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

## పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్




**వేములవాడ, అక్టోబర్ 14 (తెలంగాణ సేన) :** శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల దర్శనాలను నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవల ఆందోళన చేపట్టిన భారతీయ జనతా పార్టీ, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది. భక్తుల మనోభావాలను దెబ్బతినకుండా ఆలయ ఆవరణలోనే దర్శనాలు, అర్జిత సేవలు కొనసాగించాలన్న పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ సూచనలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం హర్షదాయకమని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆలయ పరిసరాల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఆలయ అభివృద్ధి పనులు కొనసాగడం అభినందనీయం. అన్నారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ భక్తులను రాజన్న దర్శనం నుండి దూరం చేయడం తప్పు" అని అన్నారు. భక్తుల విశ్వాసాలను కాపాడడం, హిందువుల మనోభావాలను గౌరవించడం బీజేపీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధికి మేమెప్పుడూ వ్యతిరేకం కాదు. కానీ అభివృద్ధి పేరుతో భక్తులపై అన్యాయం జరగకూడదు" అని పేర్కొన్నారు. భీమన్న ఆలయంలో అర్జిత సేవల మార్పులను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, అన్నారు మా పోరాటం ఇక్కడ ఉన్న లోకల్ కాంగ్రెస్ నాయకులకు అర్థం కాలేదు కానీ రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ వారికి అర్థమై మా పార్లమెంట్ సభ్యుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ సలహాలతో సమాలోచనలు జరిపి తీర్పు వెలువరించడం హర్షించదగ్గ విషయం అన్నారు దేవాలయాల నిర్మాణాల్లో కాంక్రీటు కాకుండా సంప్రదాయ రాతి నిర్మాణాలకే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం మహేష్ పొన్నాల తిరుపతిరెడ్డి లింగంపల్లి శంకర్ సంటి మహేష్ రేగుల రాజ్ కుమార్ మెరుగు లక్ష్మణ్ ఎన్నింటి హనుమాన్లు వివేక్ రెడ్డి గుంటి కనకయ్య నరేందర్ శేఖర్ చిక్కుడు మల్లేశం జవాజి శేఖర్ జూకంటి అఖిల్ రేగుల శ్రీకాంత్ నామాల శేఖర్ బుర్ర మనీష్ గుడిసె మనోజ్ రేగుల సంతోష్ బిల్లా కృష్ణ బాలరాజు శేఖర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# చందుర్తి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో సమావేశం



**చందుర్తి, అక్టోబర్ 14 (తెలంగాణ సేన) :** చందుర్తి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ పాల్గొని వారు మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయం యొక్క అభివృద్ధిలో భాగంగా దర్శనాలను భక్తులకు నిలిపివేస్తూ ఏకాంత సేవలు చేస్తూ అర్జిత సేవలు మరియు భక్తులు రాజన్న దర్శించుకునేదంతా భీమన్న ఆలయంలోకి మార్చడం అన్న విషయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ చేసిన ఆందోళనను మరియు గౌరవ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ యొక్క సూచనలను తీసుకొని ఈరోజు హిందువుల మనో భావాలను దెబ్బ తినకుండా అదే రకంగా భక్తుల యొక్క నమ్మకాలను వమ్ము చేయకుండా రాజన్న ఆలయ ఆవరణలోనే దర్శనాలను ఏర్పాటు చేస్తూ అదే రకంగా అర్జిత సేవలను కూడా ఏర్పాటు చేస్తూ ఏదైతే రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేం ఆహ్వానిస్తూ ఉన్నాం అదే రకంగా భారతీయ జనతా పార్టీ హిందువుల మనోభావాలు భక్తులను నమ్మకాల పట్ల విశ్వాసంతో చేసే కార్యక్రమాలు తప్ప అభివృద్ధికి ఎప్పుడూ భారతీయ జనతా పార్టీ ఆటంకం కాదు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం యొక్క అభివృద్ధిని భారతీయ జనతా పార్టీ ఆహ్వానిస్తుంది కాంక్షిస్తుంది కానీ అందులో భాగంగా భక్తులకు రాజన్నను దూరం చేస్తాం అంటేనే భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది భీమన్న ఆలయంలో అర్జిత సేవలను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది కానీ ఈరోజు మా యొక్క ఆందోళనను గౌరవ పార్లమెంటు సభ్యులు సూచనలు తీసుకొని సూచనలు తీసుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షదాయకం మరి దాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తున్నది ఎల్లవేళలా హిందువుల భక్తుల మనోభావాలను కాపాడే భారతీయ జనతా పార్టీ యొక్క ఏకైక లక్ష్యంగా ముందుకు పోతున్నాం కనుక ప్రభుత్వాని కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు పెరుకగంగరాజు, మర్రి మల్లేశం ఉపాధ్యక్షులు గడిగొప్పుల జీవన్, కార్యదర్శి కొక్కుల నరేష్ యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట సాగర్ బూత్ అధ్యక్షులు సిరికొండ తిరుపతి, కుసుంబా లింగారావు పెరుక రంజిత్, బోరుగయా తిరుపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి





## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ :అక్టోబర్ 14:తెలంగాణ సేన న్యూస్ :** పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి, సోయాబీన్, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రక్రియను నిర్ణీత సమయానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కొనుగోళ్లకు సంబంధించి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ కోసం 'కపాస్ కిసాన్ యాప్' వినియోగించాలని తెలిపారు. రైతులకు ఈ యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఏవోలు, ఏఈవోలు రైతులకు ఈ యాప్ వినియోగ విధానాన్ని వివరించాలన్నారు. రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-5779 లేదా వాట్సప్ నంబర్ 8897281111 ను సంప్రదించి సమాచారం పొందవచ్చని వివరించారు. రైతుల పంటకు ఖచ్చితంగా మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి పూర్తి వివరాలు ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూడాలని, ముఖ్యంగా అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వే బ్రిడ్జీలకు నిర్ణీత గడువులోపే స్టాంపింగ్ చేయించుకోవాలని సూచించారు. రైతులు పంటలు అమ్మిన వెంటనే వారికి నిర్ణీత గడువులోపు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, మొక్కజొన్న, సోయాబీన్ కొనుగోళ్లలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించవద్దని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సంబంధించిన 'కపాస్ కిసాన్' యాప్ గోడప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మార్కెటింగ్ అధికారి గజానంద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మార్క్‌ఫెడ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు భీమ్ రెడ్డి, అబ్దుల్ హాదీ, రైతులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్:అక్టోబర్ 14:తెలంగాణ సేన న్యూస్ :** జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి, సదా బైనామా, జనన%-%మరణ ధ్రువపత్రాలు, కుల%-%ఆదాయ%-%నివాస ధ్రువపత్రాలు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఎలక్షన్ ఫారమ్ పెండెన్సీలు, ప్రజావాణి, సిఎం ప్రజావాణి, కాళేశ్వరం ప్రాజెక్ట్ 28వ ప్యాకేజీ, సదర్ మాట్ బ్యారేజ్ భూసేకరణ, ఇసుక అక్రమ రవాణా వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను వారానికొకసారి సమీక్షించి వేగంగా పరిష్కరించాలని, ప్రజలు సమర్పించిన దరఖాస్తులు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా చూడాలని ఆదేశించారు. మండలాల వారీగా ఉన్న పెండింగ్ దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించిన కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూభారతి వ్యవస్థలో సాంకేతిక సమస్యల వలన జాప్యం జరిగితే, తక్షణమే సాంకేతిక సహాయం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని, సంబంధిత అర్జీదారులకు నోటీసులు జారీ చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేగంగా ఫైనల్ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు గ్రామస్థాయికి వెళ్లి దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండే శాఖ. భూమికి సంబంధించిన సమస్యలను ప్రజల సంతృప్తి కలిగేలా పరిష్కరించడం ప్రతి అధికారికి బాధ్యతని కలెక్టర్ స్పష్టం చేశారు. పౌరసేవల జారీలో వేగం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, ఆదాయ, నివాస, జనన, మరణ ధ్రువపత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, పైస్థాయికి పంపాలని ఆదేశించారు. పౌరసేవల గుర్తింపు పత్రాల జారీలో ఆలస్యం చేయరాదని, ప్రజలు దరఖాస్తు చేసిన వెంటనే పరిశీలించి ధ్రువపత్రాలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భారీ వర్షాలు, వరదలు వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక విపత్తు సహాయక కిట్లను కలెక్టర్ తహసీల్దార్లకు అందజేశారు. ఈ కిట్లలో అవసరమైన వస్తువులు, రక్షణ సామగ్రి, తక్షణ సహాయ సామగ్రి ఉన్నాయి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలి



**ముధోల్, అక్టోబర్ 14 :తెలంగాణ సేన న్యూస్ :** విద్యార్థులు ఆధ్యాత్మిక భావాలు, విద్యాసామర్థ్యాలు పెంపొందించుకోవాలని రచయిత ప్రముఖ కవి కొండూరు పోతన్న పేర్కొన్నారు. "కొండూరు గుండె చప్పుడు", " నర శతకం", "అంకురాలు" అను పుస్తకాల రచయిత ప్రముఖ కవి కొండూరు పోతన్న తెలుగు భాషోపాధ్యాయులు మంగళవారం ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆధ్యాత్మిక భావాలు మరియు సాధించవలసిన విద్యాసామర్థ్యాలపై మార్గదర్శనం చేశారు. 10.వ తరగతి విద్యార్థులకు తెలుగు భాషలోని సందేహాలను నివృత్తి చేశారు. మోడల్ పేపర్ పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు సారథి రాజు, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం పై అవగాహన



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 14 (తెలంగాణ సేన) :** అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజన్న సిరిసిల్ల లో జాతీయ న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా అధికారి జిల్లా జడ్జీ గారు శ్రీమతి పుష్పలత గారు మాట్లాడుతూ బాలికలు అన్నీ రంగాల్లో రాణించాలని అప్పుడే దేశం పురోగతినీ సాధిస్తుందని మరియు న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకవత్ మోతీలాల్, స్టాప్ సెక్రటరీ పాకాల శంకర్ గౌడ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు న్యాయ వ్యవస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అధినేత కె,సి,ఆర్ చేతుల మీదుగా మాగంటి సునీత గోపీనాథ్‌కు బీఆర్ఎస్ బీ ఫామ్ ప్రదానం

## బీఆర్ఎస్ అభ్యర్థి - మాగంటి సునీతకు ఆర్థిక సహాయంగా.



**తెలంగాణ సేన న్యూస్ :హైదరాబాద్, అక్టోబర్ (14:):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరపున శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (%ఖజ=%) గారు ఆమెకు అధికారికంగా బీ ఫామ్ ను అందజేశారు. ఎన్నికల ప్రచార వ్యయానికి గాను పార్టీ తరఫున రూ. 40 లక్షల చెక్కును మాగంటి సునీత గోపీనాథ్ గారికి అందించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖ బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. దివంగత మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులు, మాజీ మంత్రి మరియు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల పద్మరావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థిని గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా బాపు కెసిఆర్ పిలుపునిచ్చారు.

# విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి

## గంభిరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**గంభీరావుపేట, అక్టోబర్ 14 (తెలంగాణ సేన) :** గంభిరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని, ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని, ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ ,సిబ్బంది ఉన్నారు.

# చికెన్ షాప్ నిర్వహకులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం...



**వేములవాడ, అక్టోబర్ 14 (తెలంగాణ సేన) :** ఈ నెల 19వ తేదీన ఆదివారం శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు విధుశేఖర భారతి స్వామి వారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి రానున్నారని మున్సిపల్ కమిషనర్ గొట్టే అన్వేష్ వెల్లడించారు. శృంగేరి పీఠాధిపతి రాక సందర్భంగా చికెన్ షాప్ నిర్వాహకులను ఆదివారం తమ షాపులను చెక్కపల్లి బస్ స్టాప్ నుండి రాజన్న ఆలయం వరకు మూసివేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు మహేష్, నరేందర్, అనీష్, బాలకిషన్, బాలచందర్, స్వామి, సురేష్, మహమ్మద్ శ్రీను, క్రిష్ణ,అశోక్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 15 - 10 - 2025

## బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాష్ట్ర ప్రభుత్వం..



స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఈ నెల 9వ తేదీన హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ ఎస్ఎల్పీ పిటిషన్ వేసింది. స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఈ నెల 9వ తేదీన హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ ఎస్ఎల్పీ పిటిషన్ వేసింది.రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి విధిస్తున్నట్లు రాజ్యాంగంలో ఎక్కడా నిబంధనలు లేవని ఎస్-ఎల్పీలో తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టు మాత్రమే దాన్నో మార్గదర్శక సూత్రంగా నిర్దేశించిందనీ పిటిషన్ లో పేర్కొంది. ప్రత్యేక సందర్భాల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని ఇందిరా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేసింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంతమేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంపై సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం తెలంగాణలో జరిగిందని.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే 2024-25లో రాష్ట్ర జనాభాలో 56.33% మంది బీసీలు ఉన్నారని తెలిపింది. రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సమర్థించిందని పేర్కొంది. తమిళనాడు గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రస్తావించింది. ప్రభుత్వం శాసనసభలో ఆమోదించి పంపిన బిల్లులకు మూడు నెలల్లోపు గవర్నర్ ,రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే వాటికి ఆమోదముద్ర వేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని.. ఈ విషయాలను పరిగణలోకి తీసుకోవాలంటూ పిటిషన్ లో పేర్కొంది.

## మునుగోడులో ఊరిబయటే వైన్స్‌లు!




నల్లగొండ జిల్లాలోని మునుగోడులో వైన్స్‌ల కోసం టెండర్లు వేసేవారికి ఆ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు ఝలక్ ఇచ్చారు. టెండర్లు వేసి షాపులు దక్కించుకునే వారు ఇక నుంచి ఊరి బయటే వైన్స్‌లు ఏర్పాటు చేయాలని, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 వరకే విక్రయించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. అమ్మకాలు సాయంత్రం 4 నుంచి రాత్రి 9 వరకేఈ నిబంధనలు నచ్చిన వారే టెండర్లు వేయాలిఎమ్మెల్యే సూచనలంటూ కాంగ్రెస్ నేతల వెల్లడిఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేతనల్లగొండ జిల్లాలోని మునుగోడులో వైన్స్‌ల కోసం టెండర్లు వేసేవారికి ఆ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు ఝలక్ ఇచ్చారు. టెండర్లు వేసి షాపులు దక్కించుకునే వారు ఇక నుంచి ఊరి బయటే వైన్స్‌లు ఏర్పాటు చేయాలని, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 వరకే విక్రయించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచనల పేరుతో రూపొందించిన వినతిపత్రాన్ని జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్‌కు అందజేశారు. ఈ నిబంధనలు పాటించే వారు మాత్రమే మునుగోడు నియోజకవర్గంలో వైన్స్‌ల కోసం టెండర్లు వేయాలని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతోపాటు బెల్ట్ షాపుల నిర్మూలన, మహిళల సాధికారత, యువత మద్యం పట్ల బానిసలు కాకూడదనే ఆలోచనతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పల్లె వెంకన్న, కత్తి రవీందర్‌రెడ్డి, పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, రఘుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, దోటి వెంకటేశ్, చంద్రశేఖర్, సత్యం తదితరులు ఉన్నారు.

## ఎల్ఈడీ స్క్రీన్‌పై రాజన్న దర్శనం



భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని వారికి ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా వేములవాడ రాజన్న దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేసినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. భక్తుల కోసం ఏర్పాట్లు చేసినట్టు అధికారుల వెల్లడిభక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని వారికి ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా వేములవాడ రాజన్న దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేసినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి ఆలయం బయట ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వేములవాడలో రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులను చేపడుతున్న విషయం తెలిసిందే. దీంతో భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శన ఏర్పాట్లు చేశారు. అయితే త్వరలో సమక్క సారలమ్మ జాతర జరుగనున్న నేపథ్యంలో అక్కడికి వెళ్లే భక్తులు ముందుగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి దర్శనం చేసుకుంటారు. అందుకే భక్తుల కోసం ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా మూల విరాట్ దర్శనం కల్పించనున్నారు

## ప్రమాణం చేసిన శ్రీశైలం మల్లన్న దేవస్థానం పాలకవర్గం



భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఇటీవల ఏపీప్రభుత్వంఇటీవల కార్యవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన షయం తెలిసిందే. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా పీ రమేశ్ నాయుడుతో పాటు సభ్యులు ప్రమాణం చేశారు. శ్రీశైలంభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఇటీవల ఏపీ ప్రభుత్వం ఇటీవల కార్యవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా పీ రమేశ్ నాయుడు, సభ్యులుగా ఏవీ రమణ, బీ రవణమ్మ, జీ లక్ష్మీశ్వరి, కే కాంతివర్ధిని, ఎస్ పిచ్చయ్య, జే రేఖాగౌడ్, ఏ అనిల్‌కుమార్, డీ వెంకటేశ్వర్లు, బీ వెంకటసుబ్బారావు, సీహెచ్ కాశీనాథ్, ఎం మురళీధర్, యూ సుబ్బలక్ష్మి, పీయూ శివమ్మ, జీ శ్రీదేవి ప్రమాణం చేశారు. పాలకవర్గంతో అసిస్టెంట్ కమిషనర్, సహాయ కార్యనిర్వహణ అధికారి ఈ చంద్రశేఖర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొన్నారు. అనంతరం పాలకవర్గానికి ఆశీర్వచనం చేసి.. స్వామి అమ్మవార్ల శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేసి సత్కరించారు.

# అంతా నాఇష్టం నేను చెప్పిందే వేదం

**నడిగడ్డలో కాంగ్రెస్ నాయకుడి తీరిది..**
**పదవిలో లేకున్నా.. అన్నీ తానై నడిపిస్తూ..**
**అభివృద్ధికి అడ్డంకిగా అధికార పార్టీ నేత**
**మాట వింటే సరి.. లేదా ఉద్యోగుల బదిలీ**
**పని కావాలంటే ముడుపులు ముట్టాల్సిందే..**
**ఆయన అనుమతి లేనిదే చీమైనా కుట్టదు..**
**మాజీ ప్రజాప్రతినిధి తీరుతో తలలు పట్టుకుంటున్న అధికారులు, ప్రజలు**



ఆయన పదవీలో లేదు కానీ అన్ని తానై నడిపిస్తాడు. ఆయన మాటకే ఇక్కడి అధికారులు వత్తాసు పలుకుతారు. ఆయన మాట వినని అధికారులను బదిలీ చేయించడం, లేదా వారితో బేరాలు కుదిరించుకొని ముడుపులు తీసుకోవడం ఆ నేత నైజం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నడిగడ్డ కాంగ్రెస్ నేతకు కాసుల పంట కురుస్తుంది. ఆయన పదవీలో లేదు కానీ అన్ని తానై నడిపిస్తాడు.ఆయనమాటకే ఇక్కడి అధికారులు వత్తాసు పలుకుతారు. ఆయన మాట వినని అధికారులను బదిలీ చేయించడం, లేదా వారితో బేరాలు కుదిరించుకొని ముడుపులు తీసుకోవడం ఆ నేత నైజం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నడిగడ్డ కాంగ్రెస్ నేతకు కాసుల పంట కురుస్తుంది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జిల్లాలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయించాడు. 60 శాతం మాత్రమే బదిలీలు చేయాల్సి ఉండగా తన పలుకుబడితో ఆ నేత మొత్తం 100 శాతం బదిలీలు చేయించినట్లు తెలిసింది. పంచాయతీ కార్యదర్శులు ఆందోళన సిద్ధమవుతున్న తరుణంలో కొంత మందిని వారు కోరుకున్న స్థానాలకు బదిలీ చేశారు. అప్పుడు ఆ నేత తీరును పంచాయతీ కార్యదర్శులు దుయ్యబట్టారు. అయితే ఆ నేత తీరును ఇదేమని ప్రశ్నించే వారే కరువయ్యారు.పదవులు, బదిలీలు, పోస్టింగ్‌ల్లో పెద్ద మొత్తంలో ఆ నేత చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారతిమాల రోడ్డుకు తనగల గట్టు నుంచి ఎర్రమట్టిని తరలిస్తే తన అనుచరుల ద్వారా మట్టి తరలింపును అడ్డుకొని అప్పుడు ఆ నడిగడ్డ నేత వార్తల్లోకి ఎక్కాడు అయినా ఆ నేత తీరు మారలేదు. మళ్లీ నడిగడ్డలో తాను గెలుస్తాననిఅనుకున్నాడో.. లేకఓడిపోతా అనుకున్నాడో ఏమో.. ఇప్పుడుఅధికారంఉంది కదాఅనిఅందినకాడికి దండు కుందాం అనుకున్నాడో ఏమో.. ఆ అధికార పార్టీ నేత తనపై ఎన్ని అభియోగాలు, ఆరోపణలు వచ్చినా అవేమీ పట్టించుకోకుండా తనపని తానుచేసుకొనివెళ్తూనడిగడ్డ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాడు. కొంతమందిజిల్లాస్థాయి అధికారులను తన పలుకు బడితో జిల్లాకు కేటాయింప చేసుకొని వారి ద్వారా తనవ్యవహారాలుయథేచ్ఛగా నడుపుతున్నట్లుఆరోపణలువినిపిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి పెట్టకపోతే కార్యకర్తలు సైతం ఇబ్బందులుపడేఅవకాశం లేకపోలేదు.ఆ నేత అనుమతి లేనిదే నడిగడ్డలో ఏమి జరగదు..నడిగడ్డలోని అధికార పార్టీకి చెందిన ఆ నేత అనుమతి లేనిదే ఏది జరగదు. జిల్లాకు పోస్టింగ్ పొందిన ఇద్దరు జిల్లా అధికారులు జిల్లాకు బదిలీపై రాగానే ఆయన దర్శనం చేసుకున్నారంటే నడిగడ్డలో ఆయన హవా ఎంత ఉందో తెలుస్తుంది. కొంతమందిజిల్లా అధికారులను అడ్డం పెట్టుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుండడంతో మిగతా జిల్లా అధికారులు తలలు పట్టుకుంటున్నారు.నడిగడ్డలోఏ పని జరగాలన్నా ముందు ఆ అధికార పార్టీ నేతకు ముడుపులు ముట్టాల్సిందే. లేదంటే ఆయన ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుంది. లేదంటే తన అనుచరుల ద్వారా ఆ పనులకు అడ్డంకులు కల్పించడం ఆయన నైజం. దీంతో నడిగడ్డలో ఏదైనా పని చేయాలంటే ఆ నేత తీరును చూసి భయపడుతున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఆయన మార్క్ కనిపిస్తుంది. ఇలా నడిగడ్డలో ఏ పని జరిగినా ఆ అధికార పార్టీ నేతలకు తెలిసి జరగాలి లేదంటే.. ఏ పనులైనా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందగా ఆగిపోవాల్సిందే.అందుకు ఉదాహరణ తుమ్మిళ రీచ్ దగ్గర నుంచి వచ్చే ఇసుక రవాణాను అడ్డుకోవడం. నడిగడ్డకు చెందిన అధికార పార్టీ నేత తుమ్మిళ్ల రీచ్ నుంచి ఇసుక ముడుపులుముట్టజెప్పాలనిలేనిపక్షంలోఇసుకసరఫరా చేయనీయమని తన అనుచరుల ద్వారా గత నాలుగు రోజులుగా టిప్పర్లు బయటకు రాకుండా అడ్డుకుంటున్నారు. ఆ నేత డిమాండ్‌ను అంగీకరించని సదరు కాంట్రాక్టర్ నేరుగా ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ పంచాయతీ సీఎం పేషీకి చేరగా సీఎంవో వర్గాలు ఆరా తీసినట్లు తెలిసింది. అయినా ఆ నేత తీరులో మార్పురావడం లేదు. తనకు ఇచ్చే ముడుపుల విషయంలో సదరు కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో రోడ్లు దెబ్బతింటున్నాయని తన అనుచరుల ద్వారా ఇసుక వాహనాలను వెళ్లనీయకుండా బెదిరింపులకు పాల్పడ్డట్టు సమాచారం. ప్రజా అవసరాలకు ఇసుక సరఫరా చేసే క్రమంలో రోడ్డు దెబ్బ తిం టాయి వాటిని ప్రభుత్వం మర మ్మతులు చేస్తుంది.కానీ ఆ అధికార పార్టీనేతకు, అతని అనుచరులకు రోడ్లపై అంత ప్రేమ ఎందుకు పుట్టు కొచ్చిందో అర్థం కావడం లేదు. అంతకు ముందు తన అనుచరులు ఇసుక రవాణా చేస్తే దెబ్బతినని రోడ్లు, ఇప్పుడు కాంట్రాక్టర్ ఇసుక రవాణా చేస్తే రోడ్లు దెబ్బతింటాయని చెప్పడం బట్టి చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తన అనుచరులు చేస్తే సంసారం.. ఇతరులు చేస్తే పాపం.. అన్న రీతిలో ఆ నేత తీరు ఉండడం విడ్డూరంగా ఉందని పలువురు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా నడిగడ్డ అధికార పార్టీ నేత తన తీరు మార్చుకోక పోతే నడిగడ్డ అభివృద్ధి విరోధకుడిగా మిగిలి పోవడంతో పాటు వారి ఆగ్రహానికి గురయ్యే అవకాశం లేక పోలేదు. ఆ నేత తీరు వల్ల ఎవరు కూడా ఇక్కడి అభివృద్ధి పనులు చేయడానికి ముందుకు రావడం లేదని తెలుస్తుంది. నడిగడ్డ అధికార పార్టీ నేత తన తీరు మార్చుకొని జిల్లా అభివృద్ధికి సహకరించాలని నడిగడ్డ ప్రజలు కోరుతున్నారు.

# సంచులు మోసేటోళ్లు కాంగ్రెస్‌కు అక్కర్లేదు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో టీడీపీలో ఉన్న సమయంలో కలిసి తిరిగిన సహచర నేత, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌ను తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకుంటున్నారన్న సమాచారంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. పరోక్షంగా ఆయన సీఎంను టార్గెట్ చేస్తూ వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకున్నది. సర్పంచ్ పదవి కోసం సొంత తమ్ముడిని చంపిన నేతతో ఎప్పటికైనా ప్రమాదమేఎమ్మెల్యే పదవి కోసం నన్నూ చంపొచ్చుజడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలుఎర్రశేఖర్ కాంగ్రెస్‌లో చేరుతారన్న వార్తలపై ఫైర్‌పరోక్షంగా సీఎంపైనా ఎమ్మెల్యే సెటైర్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో టీడీపీలో ఉన్న సమయంలో కలిసి తిరిగిన సహచర నేత, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌ను తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకుంటున్నారన్న సమాచారంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. పరోక్షంగా ఆయన సీఎంను టార్గెట్ చేస్తూవ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకున్నది. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోనిఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఈ విషయమై అనిరుధ్‌రెడ్డి మీడియాతోమాట్లాడారు. 'సంచులు మోసే వాళ్లు మా పార్టీకి అక్కర్లేదు. ఫ్యాక్షనిస్టులకు మా పార్టీలో స్థానం లేదు. సర్పంచ్ పదవి కోసం సొంత తమ్ముడిని చంపిన వ్యక్తిని మా పార్టీలోకి తీసుకోం. రేపు ఎమ్మెల్యే టికెట్ కోసం నన్ను కూడా చంపుతాడు. జెడ్ క్యాటగిరీ భద్రత అడగలేను కదా? మా టీపీసీసీ చీఫ్‌ను, సీఎంని కలిసి జెడ్ క్యాటగిరీ అడగాలా? ఇలాంటి వాళ్ల కోసం? సీఎం రేవంత్‌కు, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఓ క్లారిటీ ఉన్నది. వస్తా అని గేట్ దగ్గరికి వెళ్లిన ఆయనకు అపాయింట్‌మెంట్ కూడా దొరకలేదు. ఇప్పుడు అందరం ప్రశాంతంగా ఉన్నాం. నాతోపాటు మహబూబ్‌నగర్, నారాయణపేట ఎమ్మెల్యేలు కూడా క్లారిటీ ఇచ్చారు. మీడియాలో పబ్లిసిటీ చేసుకొని వచ్చే వాళ్లకు కాంగ్రెస్‌లో స్థానం లేదు' అని జడ్చర్ల ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు.మోసం చేసిన వాళ్లను తిరిగి పార్టీలోకి తీసుకోబోమని ఎన్నికల ముందు చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఫ్యాక్షన్ రాజకీయాలు లేవని ప్రజలు మాట్లాడుకుంటున్నారని, తిరిగి ఆయన పార్టీలోకి వస్తామంటే ఐదుగురు ఎమ్మెల్యేలం ఒప్పుకొనే పరిస్థితి లేదని స్పష్టంచేశారు. ఆయన పరోక్షంగా సీఎం రేవంత్‌కు కూడా చురకలంటించారు. సీఎంకు సన్నిహితుడిగా మెలిగిన శేఖర్‌కు గత ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడంతో అలిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రేవంత్‌తో టచ్‌లో ఉన్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎర్ర శేఖర్‌ను తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకురావాలని సీఎం వర్గీయులు భావిస్తున్నారని తెలిసింది. ఈ క్రమంలో జడ్చర్ల సిట్టింగ్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ సొంత జిల్లాలో కొరకరాని కొయ్యగా మారారు. అనిరుధ్‌రెడ్డికి చెక్ పెట్టేందుకే ఎర్ర శేఖర్‌ను పార్టీలోకి తీసుకుంటున్నారన్న ప్రచారమూ జరుగుతున్నది. ఏకంగా డీసీసీ అధ్యక్ష పదవితోపాటు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా జెడ్పీ చైర్మన్ పదవి కూడా ఇచ్చేందుకు అంగీకారం కుదిరినట్టు ఎర్ర శేఖర్ వర్గీయులు అంటున్నారు. గతంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన సీతాదయాకర్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి ఏకంగా కార్పొరేషన్ చైర్‌పర్సన్ పదవి ఇవ్వగా, ఇక మిగిలిన.. ఎర్ర శేఖర్‌ను కూడా కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుంటున్నట్టు తెలిసింది. ఆయనకు డీసీసీతోపాటు జెడ్పీ చైర్మన్ ఆఫర్ కూడా ఇచ్చినట్టు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నారు.నిధుల కేటాయింపులో వివక్షపై అసెంబ్లీలో ప్రశ్నిస్తా..ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి డి మాండ్ చేశారు. మహబూబ్‌నగర్ నుంచి 12మంది ఎమ్మెల్యేలం ఉన్నామని, ముఖ్యమంత్రి కూడా ఇదే జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పారు. వెనుకబడిన జిల్లా అభివృద్ధికి మరిన్ని నిధులు అవసరమని సూచించారు. ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు ఎన్ని నిధు లు ఇచ్చారు? మహబూబ్‌నగర్‌కు ఎన్ని ని ధులు ఇచ్చారో తేల్చాలని కోరారు. ఈ అం శాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతామని అన్నారు. నిధుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు.

# ఎక్కువ ఓట్లు ఉండటం సహజమే





ఒకే ఇంటినంబర్‌పై 44 ఓట్లు ఉండటం సహజమేనని ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాలో అవకతవకలపై జిల్లా ఎన్నికల యంత్రాంగం సోమవారం స్పష్టతను ఇచ్చింది. ఒకే ఇంటినంబర్‌పైనా ఎక్కువ ఓట్లు ఉండొచ్చుఇలాంటివి బహుళ అంతస్థుల్లో ఉండే చాన్స్2023 నుంచి ఓటర్ల సంఖ్యలో మార్పు లేదుజూబ్లీహిల్స్ ఓటర్ల జాబితాపై క్లారిటీ ఇచ్చిన ఈసీ ఇంటినంబర్‌పై 44 ఓట్లు ఉండటం సహజమేనని ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాలో అవకతవకలపై జిల్లా ఎన్నికల యంత్రాంగం సోమవారం స్పష్టతను ఇచ్చింది. ఇంటినంబర్ 8-3-231/బీ/118లో 50 మంది ఓటర్లు, 8-3-231/బీ/119లో 10 మంది ఓటర్లు, 8-3-231/బీ/164లో 8 మంది ఓటర్లు, 8-3-231/బీ/160లో 43 మంది ఓటర్లు ఉన్నారనే అంశంపై స్పష్టతనిస్తూ విచారణ చేపట్టినట్టుగా తెలిపింది. ఈ పేర్లు 2023లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన తుది జాబితాలో కూడా ఉన్నాయని వెల్లడించింది. ఆ ఇంటినంబర్లపై కొత్త ఓటర్ల నమోదు జరగలేదనీ, మరింత స్పష్టత కోసం అదొక అపార్ట్‌మెంట్ అనీ, దీని వలన ఓట్ల సంఖ్య ఎక్కువ వచ్చిందని పేర్కొన్నది. ఇందులో ఇంటినంబర్ 8-3-231/బీ/118లో మూడంతస్థులుంపెంట్ హౌజ్‌తోపాటు, 8-3-231/బీ/160లో 15 ఫ్లాట్లు ఉన్నాయని 2023 నుంచి ఇప్పటివరకు ఓటర్ల సంఖ్యలో ఎలాంటి మార్పు లేదని, వీరంతా కొత్తగా నమోదు చేసుకోలేదని జిల్లా ఎన్నికల యంత్రాంగం వివరణ ఇచ్చింది.బాకా పత్రికల ద్వారా అనుకూల ప్రచారం?బంజారాహిల్స్, అక్టోబర్ 13: ఓట్ల చోరీ వ్యవహారంపై కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌పై భారీగా ఆరోపణలు వస్తున్నాయి. దీంతో జాతీయ స్థాయిలో పరువుపోయే పరిస్థితి ఏర్పడటంతో తన బాకా పత్రికలను కాంగ్రెస్ రంగంలోకి దించింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ఇండ్లలో కాంగ్రెస్ నేతలు లెక్కకు మించి దొంగ ఓట్లను చేర్చారని బీఆర్ఎస్ నేతలు ఆధారాలతో సహా బయటపెట్టడంతో దిక్కుతోచని ప్రభుత్వ పెద్దలు.. సొంత పార్టీకి చెందిన పత్రికల ద్వారా అసలేమీ జరగలేదని నమ్మించే ప్రయత్నాలు ప్రారంభించింది. ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి ఇంటినంబర్ 160 పేరుతో ఓటరు జాబితాలో ఉన్న 44 మంది ఓటర్లలో 42 మంది అక్కడ ఎప్పుడూ లేరని తేల్చారు.అయితే జిల్లా ఎన్నికల అధికారి ట్విట్టర్ వేదికగా పెట్టిన ఉన్నాయనితేలినాఆవిషయాన్ని ప్రస్తా వించకుండా 5 అంతస్థుల భవనంలో 15 ఫ్లాట్లు ఉన్నాయని, దానిలో 44 మందిఓటర్లు ఉండటం సహజమేనని ప్రకటించడంఅనుమానాలకు తావి స్తున్నది. ఎన్నికల అధికారి పెట్టిన పోస్ట్ తర్వాత తెలంగాణలోని ఓ మంత్రికి చెందిన బాకా పత్రిక ద్వారా '15 ఫ్లాట్లు, 43 ఓట్లు' అంటూ ప్రచారం చేయడం గమనార్హం. సదరు అపార్ట్‌మెంట్‌లో ఏకంగా 42 దొంగ ఓట్లున్నాయని తేలిన తర్వాత వాటిపై చర్యలు తీసుకోవడం మానేసి అసలేమీ జరగలేదనే ధోరణిలో వార్తలను వండి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.విచారణ మరిచి.. క్లీన్‌చిట్ ఇచ్చే యత్నం!జూబ్లీహిల్స్ ఓట్ల చోరీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక పంపాల్సి ఉండగా, జిల్లా ఎన్నికల అధికారి తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో విచారణ దశలోనే క్లీన్‌చిట్ ఇచ్చేందుకు ప్రయత్నించడం గమనార్హం. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 2014 నుంచి రాజకీయాల్లో ఉన్నాడని, అప్పటి నుంచి రెండు ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలయిన విషయాన్ని స్థానికులు గుర్తుచేస్తున్నారు. కృష్ణానగర్ బీ బ్లాక్‌లోని ప్లాట్ నంబర్ 160లో గతంలో ఉన్న ఇంటిని పడగొట్టి ఏడాదిన్నర క్రితం కొత్త అపార్ట్‌మెంట్ వెలిసింది.దీంతో పాటు ఫ్లాట్ నంబర్ 118లోని ఇల్లు కూడా నవీన్‌యాదవ్ సన్నిహితుడిగా పేరున్న మల్లికార్జున్‌యాదవ్ కుటుంబానికి చెందినవే అని స్థానికులు పేర్కొన్నారు. దీన్నిబట్టి చూస్తే దొంగ ఓట్ల వ్యవహారం గతంలో కూడా కొనసాగినట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ఓట్ల చోరీ వ్యవహారాలు భారీగా బయటకు వస్తుండటంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో బీఆర్ఎస్ నేతలు, ఇన్‌చార్జులు అప్రమత్తమయ్యారు. అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇండ్లకు వెళ్లి ఓటర్లను పరిశీలిస్తున్నారు.

## కొత్తగా పెండ్లయినోళ్లు శివుని గుడికి తొందరగా వెళ్లొద్దట..! ఎందుకో తెలుసా..?




శివ పార్వతుల బంధం చాలా ప్రత్యేకమైనది. కొంతమంది శివుడిని ప్రేమకు చిహ్నంగా చూస్తారు. ఆయన దివ్యమైన తపస్సు, సాధనతో సమానంగా పార్వతి ప్రేమను గౌరవించిన తీరు కారణంగా ఇది గుర్తింపు పొందింది. కానీ అదే సమయంలో మరికొంతమంది కొత్తగా పెళ్లైన జంటలు శివుడిని దర్శించకూడదని అంటారు. శివుడు పార్వతిని వివాహం చేసుకున్నా.. ఎక్కువగా తపస్సులో ఉండేవారు. ఆయన జీవితం తరచూ ఏకాంతంలో గడిచేది. అందుకే శివుడిని దర్శించే జంటలు కూడా తనలా ఏకాంతంలో ఉండే పరిస్థితిని ఎదుర్కోవచ్చని భావిస్తున్నారు. ఈ నమ్మకం ప్రకారం పెళ్లైన వెంటనే శివుడిని దర్శించడం వల్ల సంసార జీవితంలో ఒంటరితన భావనలు మొదలవుతాయని చెబుతారు. కొంతమంది కొత్తగా పెళ్లైన దంపతులు హనీమూన్ కు మతపరమైన ప్రదేశాలను ఎంచుకుంటారు. కానీ వాస్తవానికి హనీమూన్ అనేది దంపతులు తమ మధ్య సాన్నిహిత్యం పెంపొందించుకునే ప్రత్యేక సమయం. అలాంటి సమయంలో దేవాలయాల వంటి పవిత్రమైన స్థలాలకు వెళ్లడం అనేది శుభసూచకంగా పరిగణించబడదు. ముఖ్యంగా శివాలయానికి ఈ సమయంలో వెళ్లకూడదన్న నమ్మకం కొన్ని చోట్ల ప్రాచుర్యంలో ఉంది. ఎందుకంటే ఆ వాతావరణం శాంతిగా, భక్తి భావంతో ఉండేలా ఉండాలని భావిస్తారు. పురాణాల ప్రకారం శివలింగం పరమశివుని శక్తి స్వరూపంగా భావించబడుతుంది. దాన్ని స్పృశించడం వల్ల శుభ ఫలితాలు లభిస్తాయనే నమ్మకం ఉంది. అయితే కొత్తగా పెళ్లైన వధూవరులు ఈ సమయంలో శివలింగాన్ని తాకకూడదని చెప్పబడుతుంది. శివలింగం స్థానంలో పార్వతీ దేవిని పూజించడం శుభకార్యంగా పరిగణించబడుతుంది. ఇది దంపతుల మధ్య సఖ్యతను పెంచి వారి దాంపత్య జీవితం సుఖంగా సాగేందుకు సహాయపడుతుందని విశ్వసిస్తారు. పెళ్లైన వెంటనే పార్వతి దేవిని పూజించడం శుభప్రదమని అనేక పురాణాలు, గ్రంథాలు సూచిస్తున్నాయి. ఆమె కరుణ, శాంతి, ఐశ్వర్యం, సంతోషం వంటి శక్తుల ప్రతిరూపంగా భావించబడుతుంది. పార్వతీ దేవిని భక్తితో పూజించడం ద్వారా దాంపత్య జీవితం ప్రేమతో పరిపూర్ణంగా మారుతుందనే విశ్వాసం ఉంది. అందువల్ల కొత్తగా పెళ్లైన దంపతులు ఆమెను ఆరాధించడం ద్వారా శుభారంభంతో జీవితం ప్రారంభించవచ్చు. పెళ్లైన కొత్త జంటలు శివుడిని దర్శించకూడదన్న నమ్మకం పూర్వీకుల విశ్వాసాలపై ఆధారపడినదే. శివుడిపై భక్తి భావం నిలుపుకుంటూనే.. జీవితం ప్రారంభంలో పవిత్రతకు ప్రాధాన్యత ఇచ్చే ఉద్దేశంతో పార్వతి దేవిని పూజించడం శుభప్రదంగా భావించబడుతుంది.

## ఇంట్లో ఇలా ఉంటే భార్యాభర్తల మధ్య గొడవలు అవుతాయట.. ఎందుకో తెలుసా..?



వంటగది అనేది కేవలం భోజన తయారీ స్థలం మాత్రమే కాదు. ఇది కుటుంబ ఆరోగ్యం, శాంతి, బంధాలకు కేంద్రబిందువుగా పని చేస్తుంది. వాస్తు నియమాల ప్రకారం వంటగదిని ఉంచితే ఇంట్లో శుభ శక్తులు ప్రవహిస్తాయి. లేకపోతే నెగటివ్ ఎనర్జీ ఏర్పడి సంబంధాల్లో కలహాలు రావచ్చు. ఇంటి శక్తి సరైన మార్గంలో ప్రవహించాలంటే వాస్తు నియమాలు చాలా అవసరం. వంటగది అనేది కేవలం ఆహారం తయారు చేసే చోటు కాదు. ఇది కుటుంబ ఆరోగ్యం, సంబంధాల బలానికి కేంద్రంగా నిలుస్తుంది. వంట చేసే స్థలం, దిశ, ఉపయోగించే వస్తువుల శుభ్రత ఇవన్నీ జీవితంలో శాంతిని కలిగించడంలో సహాయపడతాయి. వాస్తు ప్రకారం వంట చేసే పాన్ సరైన స్థితిలో లేకపోతే లేదా తప్పుడు దిశలో ఉంచితే అది భార్యాభర్తల మధ్య కలహాలకు దారితీస్తుంది. మసి పట్టిన పాన్, విరిగిన పాత్రలు, కాలిపోయిన గిన్నెలు వంటగదిలో ఉండకూడదు. ఇవి ఆరోగ్యంపైనే కాకుండా సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. వంటగదిలో వాడని పాత పాన్ లేదా విరిగిన పాత్రలు ఉండటం మంచిది కాదు. ఈ పాత్రలు ప్రతికూల శక్తిని ఆకర్షిస్తాయి. దాంతో కుటుంబంలో అపార్థాలు, నమ్మక లోపాలు ఏర్పడతాయి. అటువంటి వస్తువులు వంటగదిలో ఉంటే వెంటనే తీసివేయాలి. తాజా, శుభ్రంగా ఉండే పాత్రలే వాడాలి. వంట చేసే స్థలం శుభ్రంగా ఉండకపోతే కుటుంబ సంబంధాల్లో కలతలు వస్తాయి. నూనె, మసి పట్టిన పాత్రలు ప్రతికూల భావాలను కలిగిస్తాయి. వంటగది చక్కగా, శుభ్రంగా ఉంటే అక్కడ నుంచి సానుకూల శక్తి వెలువడుతుంది. ఇది ఇంట్లో ఆనందకరమైన వాతావరణాన్ని తీసుకువస్తుంది. ఆహారం తయారు చేసేటప్పుడు మనసు ప్రశాంతంగా ఉండాలి. వంట చేసే సమయంలో మన భావనలు ఆహారంలో కలుస్తాయి. మనసు కోపంగా ఉంటే.. ఆ ఆహారం తినే వాళ్లపై దుష్ప్రభావం చూపుతుంది. ప్రేమగా, శాంతిగా వంట చేస్తే ఆ ఆహారం కుటుంబానికి ఆనందాన్ని ఇస్తుంది. వాస్తు ప్రకారం వోక్ లేదా పెనాన్ని తప్పుడు దిశలో ఉంచడం, మురికిగా వాడడం లేదా కోపంతో వాడటం సంసార జీవితం మీద ప్రభావం చూపుతుంది. ఇది భార్యాభర్తల మధ్య వాదనలు, ఉద్రిక్తత తీసుకురాగలదు. కానీ వాస్తు నియమాల ప్రకారం వాడితే అదే వోక్ ఆనందానికి మార్గం అవుతుంది. ఇలా చిన్న చిన్న వాస్తు మార్గదర్శకాలను పాటించండం వల్ల కుటుంబంలో శాంతిని తీసుకురాగలదు.

## ఓర్పుకు నిదర్శనం ఈ జంతువు.. దీని జీవిత రహస్యం మీకు తెలుసా..?



మన జీవితం సహనంతో ఒక పద్ధతి ప్రకారం సాగాలంటే కొన్ని జంతువుల నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. గాడిద ను మనం చిన్న చూపు చూసినా .. దాని జీవించే విధానం, దాని ప్రవర్తన మనకు ఎన్నో విషయాలను తెలియజేస్తుంది. గాడిద అనే మాటను కొందరు ఎగతాళి చేయడానికి వాడుతుంటారు. గాడిదకు కర్పూరం వాసన తెలుసా..? లాంటి సామెతలు అందుకే పుట్టాయి. కానీ నిజానికి ఇవన్నీ గాడిద నిజమైన స్వభావానికి చాలా దూరంగా ఉంటాయి. మనం గాడిదను ఎంత తక్కువగా మాట్లాడినా.. దాని గొప్ప లక్షణాల గురించి మనకు చాలా తక్కువ తెలుసు. గాడిదలు కష్టపడే జంతువులు. ఇవి తెలివిగలవిగా కూడా ఉంటాయి. వాటికి ఓపిక ఎక్కువగా ఉంటుంది. అవి తమ దారిలో అడ్డంకులు గుర్తించగలవు. అవసరమైతే మార్గాన్ని మార్చుకుని సమస్యను పరిష్కరించగలవు. ఇవి ప్రయాణంలో సమస్యలపై స్వతహాగా పరిష్కారం కనుగొనగలవు. గాడిదలు మానవ అభివృద్ధికి తోడుగా పనిచేసే జంతువులలో ఒకటి. ఇవి బలమైన కాళ్లతో భారాన్ని మోయగలవు. ఇవి చిన్నగా కనిపించినా చాలా బలం ఉంటుంది. గాడిదలు ఎక్కువ తినకపోయినా.. ఎక్కువ పని చేస్తాయి. వీటిపై ఎక్కువ బరువును మోపవచ్చు. గాడిద శాస్త్రీయ నామం ఈక్వస్ అసినస్. ప్రపంచంలో దాదాపు 40 రకాల గాడిదలు ఉన్నాయి. వాటి ముఖం మీద ముక్కు దగ్గర తెల్లగా ఉంటుంది. గాడిదలు సుమారు 90 నుంచి 140 సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి. ఇవి దాదాపు 27 నుంచి 40 సంవత్సరాల వరకు బతకగలవు. ఇవి చేసే హీ హా అనే శబ్దం చాలా ప్రత్యేకమైనది. గాడిదలు బాగా ఎక్కువ శబ్దం చేసే జంతువుల్లో ఒకటి. యంత్రాలు లేని రోజుల్లో గాడిదలను ప్రయాణించడానికి, బరువులు మోయడానికి ఉపయోగించేవారు. పొలం పనులకు, బండ్లు లాగడానికి, నీళ్లు తీసుకురావడానికి, ఇటుకలు లాంటి నిర్మాణ సామాగ్రిని ఒక చోటు నుంచి ఇంకో చోటుకు తరలించడానికి ఇవి చాలా ఉపయోగపడేవి. రోమన్లు గాడిద పాలను మందుగా వాడేవారు. ఇంగ్లాండ్‌లో కొన్ని ప్రాంతాల్లో అయితే చిన్న పిల్లలకు తల్లి పాల బదులుగా గాడిద పాలను ఇచ్చేవారు. గాడిద తన ముందున్న నేలను వెనకున్న బరువును సరిగ్గా చూసుకొని తాను కింద పడకుండా బ్యాలెన్స్ చేసుకుంటుంది. ఇవి చాలా బలంగా ఉంటాయి. మన దేశంలో చేసిన ఒక పరిశోధన ప్రకారం గాడిదలు తమ బరువు కంటే రెండు రెట్లు ఎక్కువ బరువును కూడా మోయగలవు. బండ్లు లాగడంలో కూడా ఇవి చాలా బాగా ఆరితేరినవి. గాడిద పాలు పోషకాలు కలిగి ఉంటాయి. ఆరోగ్యానికి కూడా మంచిది. కొన్ని రోగాలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అందుకే వాటిని ఎక్కువ ధరకు అమ్ముతారు. గాడిదలు మనకు ఓర్పు, శాంతి, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం వంటి విలువలను నేర్పిస్తాయి.

## ఈ 10 వస్తువులు ఇతరులకు అస్సలు ఇవ్వకండి.. ఇస్తే ఏమౌతుందో తెలుసా..?

మన జీవితంలో కొన్ని వస్తువులు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. ఇవి శక్తిని, అదృష్టాన్ని సూచిస్తాయి. అలాంటి వస్తువులను వేరొకరికి ఇవ్వడం వల్ల ఆ శక్తి మన నుండి పోతుందని నమ్మకం ఉంది. ఇది సంప్రదాయం మాత్రమే కాదు.. అనుభవంతో కూడిన జీవన జ్ఞానం. ఇప్పుడు అలాంటి 10 ముఖ్యమైన వస్తువుల గురించి తెలుసుకుందాం.

సింధూరం

సింధూరం ఒక వివాహిత స్త్రీకి గుర్తు. ఇది ఆమె సంసారానికి రక్షణగా భావించబడుతుంది. సింధూరాన్ని వేరొకరికి ఇవ్వడం వల్ల ఆమె వైవాహిక జీవితంలో కలహాలు లేదా దురదృష్టం వచ్చేందుకు అవకాశం ఉందని నమ్మకం ఉంది.

**మిగిలిపోయిన ఆహారం**

తినకుండా మిగిలిన ఆహారాన్ని వేరొకరికి ఇవ్వడం అనాగరికంగా భావించబడుతుంది. ఇది ఆరోగ్య సమస్యలతో పాటు ప్రతికూల శక్తులు ఇంట్లోకి రావడానికి కారణమవుతుందని చెప్పబడుతుంది.

**చీపుర్లు, శుభ్రత వస్తువులు**

చీపురును లక్ష్మిని సూచించే వస్తువుగా పరిగణిస్తారు. దానిని వేరొకరికి ఇవ్వడం డబ్బు నష్టానికి దారి తీస్తుంది. అలాగే ఇంట్లో శాంతి తగ్గిపోవచ్చు.

**చిరిగిన బట్టలు**

వాడిన, పాడైపోయిన బట్టలను ఇతరులకు ఇవ్వడం మంచిది కాదు. ముఖ్యంగా లోదుస్తులు, నైట్ డ్రెస్ వంటివి పూర్తిగా వ్యక్తిగతమైనవి. ఇవి ఇవ్వడం వల్ల మన శక్తి బదిలీ అవుతుందని నమ్మకం ఉంది.

**వాచ్, కర్చీఫ్**

వాచ్ సమయాన్ని తెలియజేస్తుంది. దాన్ని వేరే వాళ్లకు ఇస్తే మన జీవిత గమనంలో మార్పులు వస్తాయని నమ్ముతారు. కర్చీఫ్ మనలోని బాధలు, సంతోషాలను సూచిస్తుంది. వీటిని ఇతరులకు ఇవ్వడం వల్ల బంధాలు బలహీనపడే అవకాశం ఉందని భావిస్తారు.

**బూట్లు, చెప్పులు, కాలి మెట్టెలు**

బూట్లు, చెప్పులు అపవిత్రంగా భావిస్తారు. ఇవి పంచడం శుభకరం కాదు. అలాగే కాలి మెట్టెలు స్త్రీకి గృహస్త జీవితం గుర్తు. ఇవి పంచడం చెడ్డ ఫలితాలకు దారి తీయవచ్చు.

**గాజులుజి**

గాజులు కూడా ఒక వివాహిత జీవితంలో శక్తికి సంకేతం. విరిగిన గాజులను వేరొకరికి ఇవ్వడం వల్ల దాంపత్య సంబంధాలలో విభేదాలు రావచ్చు.

**నవజాత శిశువు బట్టలు**

పుట్టిన బిడ్డ బట్టలు చాలా పవిత్రంగా భావిస్తారు. ఇవి సున్నితమైన శక్తిని కలిగి ఉంటాయి. వీటిని వేరొకరికి ఇవ్వడం వల్ల ఆ శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది.



**వివాహ దుస్తులు**

పెళ్లి వేళ ధరించే దుస్తులు జీవితంలో ఎంతో ముఖ్యమైనవి. ఇవి శుభ శక్తిని కలిగి ఉంటాయని నమ్మకం. ఇవి పంచడం వల్ల ఆ శక్తి ఇతరులకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

**మంగళసూత్రం**

మంగళసూత్రం ఒక మహిళకు వివాహ బంధాన్ని సూచించే పవిత్ర చిహ్నం. ఇది ఆమె జీవితంలో భద్రత, శాంతి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ మంగళసూత్రాన్ని ఇతరులకు ఇవ్వడం అశుభంగా పరిగణించబడుతుంది. ఇది దాంపత్య జీవితంలో కలతలు తెచ్చే అవకాశం ఉంది. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త వహించడం వల్ల మన జీవితంలో శాంతి, ఆనందం నిలుస్తాయి.

## ఈ మూడు తప్పులను వదిలితేనే మనిషికి మోక్షం దొరుకుతుందట..!



శ్రీమద్ భగవద్గీతను కేవలం మత గ్రంథంగా కాదు.. మన జీవన విధానాన్ని మార్గనిర్దేశం చేసే అమూల్య గ్రంథంగా కూడా పరిగణిస్తారు. ఇందులో శ్రీకృష్ణుడు ఇచ్చిన బోధనలు ఈనాటి జీవితానికి కూడా అత్యంత ప్రాముఖ్యంగా వర్తిస్తాయి. గీతలో ఆయన మూడు ముఖ్యమైన దోషాలను పేర్కొన్నారు. ఇవి మన ఆత్మబలాన్ని తగ్గించి.. మనల్ని నరక మార్గంలోకి నడిపించే ప్రమాదం ఉందని చెప్పారు. భగవద్గీతలో కామం, కోపం, దురాశ అనే మూడు దోషాలు మనిషిని దిగజార్చే ద్వారాలుగా పేర్కొనబడ్డాయి. వీటి గురించి భగవద్గీత శ్లోకం (అధ్యాయం 16, శ్లోకం 21) ఇలా చెబుతుంది

**త్రివిధం నరకస్యేదం ద్వారం**

**నాశనమాత్మనః**

కామః క్రోధస్త లోభస్తస్మాదేతత్రయం త్యజేత్

అంటే ఈ మూడు దోషాలు (కామం, కోపం, దురాశ) నరకానికి తెరవబడే ద్వారాలే. కాబట్టి వీటిని వెంటనే వదిలేయాలి.

**కామం**

కామం అంటే సాధారణ కోరికలు ఎక్కువై, వాటిని ఎలాగైనా తీర్చుకోవాలనే బలమైన ఆలోచన కలగడం. ఈ కోరిక నెరవేరకపోతే మనసు లోతుల్లో అసంతృప్తి పెరుగుతుంది. ఆ అసంతృప్తి నుంచి మనిషి ఆత్మవిశ్వాసం కోల్పోతాడు. ఎప్పటికీ తీరని కోరికలు మనిషిని స్వార్థంతో నడిపిస్తాయి. స్వార్థం వల్ల ఇతరులకు హాని చేసే దిశగా అడుగులు వేస్తాడు. ఈ విధంగా కామం ఆత్మను కలుషితం చేస్తుంది.

**కోపం**

కోపం అనేది అంతరంగాన్ని కాల్చే అగ్ని. ఇది మొదట మనలోనే నాశనాన్ని ప్రారంభిస్తుంది. కోపంలో ఉన్న మనిషి సరైన నిర్ణయం తీసుకోలేడు. అతనికి నిజం, తప్పు మధ్య తేడా స్పష్టంగా కనిపించదు. కోపం వల్ల మన మాటల్లో కఠినత్వం, ద్వేషం పెరుగుతుంది. ఇది మన ఆధ్యాత్మిక జీవనంలో క్షీణతకు కారణమవుతుంది.

**దురాశజి**

దురాశతో ఉండే వ్యక్తికి ధనం ఎంత ఉన్నా సరిపోదు. అతనికి ఎప్పటికీ తృప్తి ఉండదు. ఇతరుల కంటే ధనం ఎక్కువగా కావాలని కోరుకుంటాడు. కొన్ని సందర్భాల్లో ధనం కోసం ధార్మిక పరిమితుల్ని దాటి పోతాడు. ఇది నెమ్మదిగా అతన్ని తప్పుడు మార్గాల్లోకి నడిపిస్తుంది. దురాశ వల్ల అతను పాపానికి లోనవుతాడు. శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పింది ఏంటంటే.. ఈ మూడు దోషాలను పూర్తిగా వదిలినపుడు మాత్రమే మనిషి మోక్షానికి చేరుకోగలడు. కామం, కోపం, దురాశను నియంత్రించడమే ఆత్మరక్షణకు మొదటి అడుగు. వీటిని నియంత్రించడం ద్వారా శాంతిని, లోతైన ఆనందాన్ని పొందవచ్చు. మన జీవితంలో భగవద్గీత బోధనలు పాటించడమే మన ఆత్మ అభివృద్ధికి సహాయపడుతుంది. ఈ మూడు దోషాల్ని పూర్తిగా వదిలి, ఆత్మ నియంత్రణతో జీవించాలంటే చక్కటి ఆలోచనలు, మంచి చర్యలు అవసరం. మనం ఈ మార్గంలో నడిచినప్పుడు జీవితం మంచి దిశలో నడుస్తుంది.

## దోమల సమస్యతో ఇబ్బంది పడుతున్నారా.. ఈ మొక్కలతో చెక్ పెట్టవచ్చు అని తెలుసా..

ఏ సీజన్‌లో నైనా దోమల బెడద తప్పని సరి. ఈ దోమలు డెంగ్యూతో సహా ఇతర వ్యాధులను త్వరగా వ్యాపింపజేస్తాయి. దీంతో ఈ దోమల నుంచి రక్షించుకోవడానికి ఇంటి కిటికీలకు మేస్ లు వేసుకుంటారు. ఇంట్లో సాయత్రం అయితే చాలు గుడ్ నైట్ వంటి వాటిని ఉపయోగిస్తారు. అయితే దోమలు ఇంట్లో అడుగు పెట్టకుండా కొన్ని రకాల మొక్కలు పెంచుకోవచ్చు అని తెలుసా.. మీ ఇంటి చుట్టూ ఈ మొక్కలను నాటడం ద్వారా సహజంగా దోమలను వదిలించుకోవచ్చు. వర్షాకాలంలోనే కాదు..ప్రతి సీజన్‌లోనూ దోమల బెడద ఉంటుంది. ముఖ్యంగా సాయంత్రం వేళల అయితే చాలు దోమలు ఇళ్లలోకి ప్రవేశిస్తాయి. అవికుడితే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులబారిన పడాల్సి ఉంటుంది. ఇంట్లోకి వచ్చే ఈ దోమలను నియంత్రించడానికి కొంతమంది కాయిల్స్ , స్ప్రేలను కూడా ఉపయోగిస్తారు. అయితే ఈ రసాయనాలతో నిండిన ఉత్పత్తులు మన ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. కనుక ఇంట్లో కొన్ని రకాల మొక్కలను పెంచుకోవడం వలన దోమల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది . ఆ మొక్కలు ఏమిటో తెలుసుకుందాం..

**దోమలను వదిలించుకోవడానికి ఇంట్లో ఏ మొక్కలు పెంచాలంటే**

తులసి మొక్క: మీ ఇంటి చుట్టూ తులసి మొక్కలను పెంచుకోవడం వలన దోమల బెడద నుండి బయటపడవచ్చు. తులసి మొక్కకు ఆధ్యాత్మిక పరంగా ప్రాముఖ్యత కలిగినా దీనిలో అనేక ఔషధ గుణాలున్నాయి. తులసి మొక్క ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అంతే కాదు తులసి మొక్క స్వచ్ఛమైన గాలిని కూడా ఇస్తుంది. దోమల ప్రమాదాల నుంచి కూడా మనల్ని రక్షిస్తాయి.

**ఇంట్లో ఎరుపురంగు పువ్వుల మొక్కలు పెంచడానికి వాస్తు నియమాలున్నాయి**



బంతి పువ్వుల మొక్కలు: బంతి పువ్వుల మొక్కలు , పువ్వులు చూడటానికి చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. వీటిని ఇంట్లో పెంచుకోవడం వలన ఇంటి అందాన్ని పెంచడమే కాకుండా, దోమల బెడదను కూడా నియంత్రిస్తుంది. అవును దోమలు బంతి పువ్వుల వాసనను ఇష్టపడవు . టికి దూరంగా ఉండాలని కోరుకుంటాయి. అందువల్ల ఈ మొక్కలను మీ ఇంటి దగ్గర పెంచుకోవడం వల్ల దోమలను సులభంగా వదిలించుకోవచ్చు. రోజ్మేరీ మొక్క: రోజ్మేరీ మొక్కలను సహజ దోమల నివారిణిగా పరిగణిస్తారు. దోమలు వీటి ఘాటు వాసనను ఇష్టపడవు. కనుక ఈ మొక్కలను ఇంటి చుట్టూ పెంచుకోవడం వలన మీరు దోమల బెడద నుండి సులభంగా బయటపడవచ్చు. నిమ్మ గడ్డి: దోమలను తరిమికొట్టడంలో నిమ్మ గడ్డి కూడా చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. అవును, దోమలకు ఈ మొక్క వాసన నచ్చదు. దాని వాసన దోమలను చికాకుపెడుతుంది. కనుక ఈ మొక్కను మీ ఇంటి ముందు లేదా మీ బాల్కనీలో పెంచుకుంటే మీరు దోమల ముప్పును తగ్గించవచ్చు. పుదీనా మొక్క: పుదీనా ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. అదేవిధంగా ఈ పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుకుంటే దోమల బెడద నుంచి కూడా బయటపడవచ్చు. ఈ మొక్క సువాసన దోమలు, కీటకాలు , సాలెపురుగులను దూరంగా ఉంచుతుంది. మీకు కావాలంటే ఇంట్లో పుదీనా నూనెను కూడా స్ప్రే చేసుకోవచ్చు. లావెండర్ మొక్క: లావెండర్ ముఖ్యమైన నూనె మానసిక ఆరోగ్యానికి చాలా మంచిదని భావిస్తారు. అదేవిధంగా లావెండర్ మొక్క సువాసన కూడా దోమలను తరిమికొట్టడంలో సహాయపడుతుంది. మీ ఇంటి ప్రాంగణంలో, బాల్కనీలో లేదా కిటికీ దగ్గర లావెండర్ మొక్కను ఉంచడం ద్వారా దోమలు మీ ఇంట్లోకి రాకుండా నిరోధించవచ్చు.

## మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్నారా.. ఆయుర్వేదంలో బెస్ట్ మెడిసిన్ ఉందని తెలుసా..



ప్రస్తుతం చాలా మంది మలబద్ధకంతో బాధపడుతున్నారు. చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా మలబద్ధకం ప్రజలను ఇబ్బంది పెడుతుంది. ఒకసారి మలబద్ధకం బారిన పడితే అది ఎక్కువ కాలం తగ్గదు. మలబద్ధకం విషయంలో.. కొన్ని ఆయుర్వేద మందులను తీసుకోవచ్చు. వీటిని ఉపయోగించడం వలన మలబద్ధక సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం ఎక్కువ మంది ప్రజలు చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా మలబద్ధకంతో బాధపడుతున్నారు. కడుపు శుభ్రం కాకపోతే రోజంతా నీరసం, సోమరితనం, చిరాకు ఉంటాయి. మలబద్ధకం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉంది. దీనితో మలబద్ధకంతో బాధపడేవారు తరచుగా వైద్య చికిత్స తీసుకుంటున్నారు. మందు తీసుకున్న సమయంలో ఈ సమస్య కొంతవరకు తగ్గుతుంది. మందులు ఆపివేసినప్పుడు మళ్ళీ మొదలవుతుంది. అయితే ఈ మలబద్ధకం సమస్యకు బెస్ట్ సొల్యూషన్ ఆయుర్వేదం అని నిపుణులు చెబుతున్నారు. ఎవరైనా మలబద్ధకంతో బాధపడుతుంటే ఈ ఆయుర్వేద మందులు తీసుకోవచ్చు. మలబద్ధకం ఒక తీవ్రమైన సమస్య. అయితే ఎక్కువ మందికి ఈ సమస్య తప్పుడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా వస్తుంది. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా మేల్కొనడం ఈ సమస్యకు మూల కారణం. మలబద్ధకంలో అనేక రకాలు ఉన్నాయి. సాధారణంగా మనకు దానిలో ఒక రకం మాత్రమే తెలుసు. టాయిలెట్ నుంచి వచ్చిన తర్వాత కూడా కడుపు శుభ్రంగా లేదు. ఒకటి కంటే ఎక్కువసార్లు ఫ్రెష్ అప్ అవ్వాల్సి ఉన్నా%ౌ% టాయిలెట్‌లో ఎక్కువ సమయం గడపడం కూడా మలబద్ధకానికి సంకేతం. ఇలాంటి ఆరోగ్య సమస్యకు చక్కటి పరిష్కరం ఆయుర్వేద మేడిసిన్స్. అవి మలబద్ధకం సమస్యకు చక్కటి ఉపశమనం కలిగిస్తాయి.

**ఆయుర్వేద వైద్యం**

ఎలాంటి మలబద్ధకం నుంచి అయినా ఉపశమనం పొందడానికైనా ఆయుర్వేద మందులను తీసుకోవచ్చు. వీటిలో త్రిఫల, ఇసబ్‌గోల్, అలోవెరా జ్యూస్, అభయారిష్ట కూడా ఉన్నాయి. త్రిఫల చూర్ణంని ఉసిరి, కరక్కాయ, తానికాయల వంటి మూలికల మిశ్రమం. ఇసబ్‌గోల్ ఒక సహజ ఫైబర్ మూలం. ఇది జీర్ణ ప్రక్రియ సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. కలబంద రసంలో ఫైబర్, ఎంజైములు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అభయారిష్ట దీర్ఘకాలిక మలబద్ధకం చికిత్సకు ఉపయోగిస్తారు.

**రానున్న 25 ఏళ్లలో 44 కోట్ల మంది ఈ వ్యాధిన పడే ఛాన్స్..**

దాబా స్టైల్‌లో కాజు పనీర్ కర్రీని ఇంట్లోనే చేసుకోండి.. రెసిపీ


ఇంట్లో ఎరుపురంగు పువ్వుల మొక్కలు పెంచడానికి వాస్తు నియమాలున్నాయి

స్త్రీ, పురుషులలో కుడి కన్ను అదిరితే శుభమా? అశుభమా.. తెలుసుకోండి

**ఈ మందు ఎలా తీసుకోవాలి**

రాత్రి సమయంలో ఒక చెంచా త్రిఫల పొడిని గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. ఇసాబ్‌గోల్‌ను రాత్రిపూట గోరువెచ్చని నీరు లేదా పాలతో కలిపి ఒకటి లేదా అర టీస్పూన్ కూడా తీసుకోవచ్చు. ఉదయం పరగడుపున కలబంద రసం తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. అభ్యరిష్టను డాక్టర్ సలహా మేరకు తీసుకోవాలి. దీనితో పాటు, క్యారెట్, బీట్‌రూట్, సొరకాయ, దానిమ్మ , ఆపిల్ మిశ్రమ రసం తాగడం వల్ల కూడా మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. దీన్ని రోజులో ఎప్పుడైనా తీసుకోవచ్చు, అయితే ఉదయం తీసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

## మారిన అలవాట్లు, జీవన శైలితో పొంచి ఉన్న ముప్పు.. రానున్న 25 ఏళ్లలో 44 కోట్ల మంది ఈ వ్యాధిన పడే ఛాన్స్



చెడు జీవనశైలి కారణంగా.. దేశంలో ఒక వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తోంది. దీనిని ఇప్పుడు ఆపకపోతే రానున్న రెండు దశాబ్దాలలో దేశ పౌరులలో మూడింట ఒక వంతు మంది ఈ వ్యాధికి బలైపోవచ్చు. ఇది కేవలం ఒక వ్యాధి మాత్రమే కాదు.. అనేక వ్యాధులకు తల్లి కూడా. నిపుణులు ఈ వ్యాధిని సునామీ లాంటిదని అభివర్ణించారు. ఈ వ్యాధిని ఇప్పుడే నియంత్రించకపోతే.. భవిష్యత్తులో దేశ ఆరోగ్య నిర్మాణం, ఆర్థిక ఉత్పాదకత తీవ్రంగా ప్రభావితమవుతాయని హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ఒక వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తోంది. మారిన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. పిల్లలు కూడా దీనికి బలైపోతున్నారు. ఈ వ్యాధి కారణంగా అనేక ఇతర తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ వ్యాధి సునామీగా మారి రాబోయే 25 సంవత్సరాలలో భారతదేశాన్ని తాకవచ్చు. భారతదేశంలో నివసిస్తున్న 35 శాతం కంటే ఎక్కువ మంది ఈ వ్యాధికి బలైపోయే అవకాశం ఉంది. ఈ వ్యాధి ఏమిటి? ఇది ఎందుకు అంత వేగంగా వ్యాపిస్తోంది? ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే ఏం చేయాలి? నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. ఈ వ్యాధి అనేక ఇతర వ్యాధులకు మూలకారణంగా చెప్పబడింది. ఈ వ్యాధి టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, కొవ్వు కాలేయం, హార్మోన్ల రుగ్మతలు, పిల్లలను కనలేకపోవడం, కొన్ని క్యాన్సర్లు వంటి వ్యాధుల పెరుగుదలకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. ఈ వ్యాధి దేశంలో ఒక సంక్షోభంగా మారుతోంది. ఈ వ్యాధికి ప్రధాన కారణం చెడు జీవనశైలి, మారిన దినచర్య, ఆహారపు అలవాట్లు. ఈ వ్యాధి పిల్లలను కూడా ప్రభావితం చేస్తుంది.

## పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు




భారీగా పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.11.89 లక్షల కోట్ల మేర వసూలయ్యాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో వసూలైన రూ.11.18 లక్షల కోట్లతో పోలిస్తే 6.33 శాతం వృద్ధిని కనబరిచాయి. నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు భారీగా పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.11.89 లక్షల కోట్ల మేర వసూలయ్యాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో వసూలైన రూ.11.18 లక్షల కోట్లతో పోలిస్తే 6.33 శాతం వృద్ధిని కనబరిచాయి. కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు అధికంగా ఉండటం, మరోవైపు రిఫండ్లు తగ్గుముఖం పట్టడం వల్లనే పన్ను వసూళ్లు అధికమయ్యాయని తెలిపింది.ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 12 వరకు రిఫండ్ 16 శాతం తగ్గి రూ.2.03 లక్షల కోట్లకు పరిమితమయ్యాయి. అలాగే నికర కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు రూ.4.92 లక్షల కోట్ల నుంచి రూ.5.02 లక్షల కోట్లకు చేరుకోగా, కార్పొరేటేతర పన్ను వసూళ్లు రూ.6.56 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అలాగే సెక్యూరిటీస్ ట్రాన్సక్షన్ ట్యాక్స్ వసూళ్లు కూడా రూ.30,630 కోట్ల నుంచి రూ.30,878 కోట్లకు చేరాయి

## రెండు రోజుల ర్యాలీకి బ్రేక్.. సెన్సెక్స్ 173, నిఫ్టీ 58 పాయింట్లు పతనం



దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు సూచీలను నష్టాలవైపు నడిపించాయి.దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు సూచీలను నష్టాలవైపు నడిపించాయి. చైనా ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 100 శాతం టారిఫ్‌ను విధిస్తూ తీసుకున్న నిర్ణయం మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి.ఖదీంతో దేశీయ సూచీలు కూడా నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రారంభంలోనే 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 173.77 పాయింట్లు కోల్పోయి 82,327.05 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 58 పాయింట్లు నష్టపోయి 25,227.35 వద్ద స్థిరపడింది.

## మరిన్ని హంగులతో జియో ఫీచర్ ఫోన్




దేశీయ మార్కెట్లోకి అదనపు ఫీచర్లతో జియో మరో ఫీచర్ ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రత్యేకంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల భద్రతను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ కొత్త సేఫ్టీ ఫీచర్ కస్టమర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నది. దేశీయ మార్కెట్లోకి అదనపు ఫీచర్లతో జియో మరో ఫీచర్ ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రత్యేకంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల భద్రతను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ కొత్త సేఫ్టీ ఫీచర్ కస్టమర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నది. పెరిగిపోతున్న ఆన్‌లైన్ మోసాలు, స్కామ్‌ల నేపథ్యంలో కుటుంబాల భద్రతపై ఆందోళన చెందుతున్నారు.ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి జియోభారత్ 'సేఫ్టీ-ఫస్ట్' ఫోన్‌లో రియల్‌టైమ్ లోకేషన్ ట్రాకింగ్, వినియోగ నిర్వహణ, ఫోన్ హెల్త్ మానిటరింగ్ వంటి ఫీచర్‌లను అందిస్తున్నది. ఈ ఫోన్‌ను కేవలం రూ.799కే అందిస్తున్నది. దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని రూ.100 చెల్లించి బుకింగ్ చేసుకునే వీలు కల్పించింది

## ఉద్యోగులకు భారీ ఊరటనిచ్చిన సీబీటీ..! ఇక వందశాతం ఉపసంహరించుకునే ఛాన్స్..!




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ బోర్డు సోమవారం కీలక నిర్ణయం తీసుకున్నది. 70 మిలియన్లకుపైగా ఉన్న చందాదారులను దృష్టిలో పెట్టుకొనిసరళీకృతపాక్షిక ఉపస ంహరణ పథకానికి ఆమోదముద్ర వేసింది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ బోర్డు సోమవారం కీలక నిర్ణయంతీసుకున్నది.70 మిలి యన్లకుపైగా ఉన్న చందాదారులను దృష్టిలో పెట్టుకొని సరళీకృత పాక్షిక ఉపసంహరణ పథకానికి ఆమోదముద్ర వేసింది. ఇందులో సభ్యులు ఇప్పుడు ఈపీఎఫ్‌వో ఖాతా బ్యాలెన్స్‌లో వందశాతం వరకు ఉపసంహరించుకునే అవకాశం ఉంది. కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలో ఈపీఎఫ్‌వో అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీసమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కార్మిక మంత్రిత్వశాఖ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది.ఈపీఎఫ్ సభ్యుల జీవితాలను సరళీకృతం చేసేందుకు.. సీబీటీ 13 సంక్లిష్ట నిబంధనలను ఒకే క్రమబద్ధీకరించిన రూల్‌లో విలీనం చేయాలని నిర్ణయించింది. ఈపీఎఫ్ స్కీమ్‌లో పాక్షిక ఉపసంహరణ నిబంధనలను సవరించారు. వాటిని అవసరమైన (అనారోగ్యం, విద్య, వివాహం), గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులుగా వర్గాలుగా వర్గీకరించారు. సభ్యులు ఇప్పుడు ఉద్యోగి, యజమాని సహకారంతో సహా వారి అర్హత కలిగిన ప్రావిడెంట్ ఫండ్ బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు ఉపసంహరించుకునే వీలుంటుంది. ఇందుకు సంబంధించి విత్‌డ్రా పరిమితులను సవరించారు. విద్య కోసం పది పాక్షిక ఉపసంహరణలు, వివాహం కోసం ఐదుసార్లు పాక్షిక ఉపసంహరణకు అనుమతి ఉంటుంది. అన్ని పాక్షిక విత్‌డ్రాలకు కనీస అవసరం కూడా కేవలం 12 నెలలకు తగ్గించారు.

# అతిపెద్ద మార్కెట్ క్రాష్ ఈ ఏడాది



ప్రపంచ చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్ ఈ ఏడాది సంభవించబోతున్నదని ప్రముఖ రచయిత రాబర్ట్ కియోసాకి హెచ్చరించారు. రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న అతి విలువైన లోహాల్లో ప్రస్తుతం పెట్టుబడులు పెట్టడం శ్రేయస్కరం కాదని, ఇవి ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉన్నదని రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత ఆయన ఎక్స్‌లో హెచ్చరించారు. ప్రముఖ రచయిత రాబర్ట్ కియోసాకి హెచ్చరికపపంచ చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్ ఈ ఏడాది సంభవించబోతున్నదని ప్రముఖ రచయిత రాబర్ట్ కియోసాకి హెచ్చరించారు. రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న అతి విలువైన లోహాల్లో ప్రస్తుతం పెట్టుబడులు పెట్టడం శ్రేయస్కరం కాదని, ఇవి ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉన్నదని రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత ఆయన ఎక్స్‌లో హెచ్చరించారు. ఈ ఏడాది అతి విలువైన లోహాలపై పెట్టుబడులు పెట్టడం మంచి పరిణామం కాదన్నారు. కాగితం ఆధారిత పెట్టుబడుల నుంచి స్పష్టమైన ఆస్తులకు మారాలనే తన నిరంతర సలహా అని సూచించారు. ముఖ్యంగా వెండి, ఎథెరియంను ఆచారణాత్మక పారిశ్రామిక అనువర్తనాలేనని, వీటిని తక్కువ విలువ కలిగిన వస్తువులు మాత్రంగా గుర్తించనని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పొదుపు చేసేవారికి నిరాశ తప్పదని తన అభిప్రాయాన్ని నొక్కి చెప్పారు. బంగారం, వెండి, బిట్‌కాయిన్, ఎథెరియం వంటి భౌతిక, వర్చ్యువల్ ఆస్తులలో పెట్టుబడులు పెట్టాలని ఆయన ప్రజలకు సూచించారు. నిజమైన ఆస్తుల్లో మాత్రమే పెట్టుబడులు పెట్టాలని, వీటిలో రియల్ ఎస్టేట్ కీలకమని, భవిష్యత్తులో భూమి బంగారంగా మారుతున్నదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. అలాగే వెండి, ఎథెరియంలు సంపద సంరక్షణ సాధనాలుగా మాత్రమే కాకుండా పరిశ్రమలో కూడా ఉపయోగించబడుతాయని చెప్పారు.

## ధంతేరాస్‌కు ధగధగలే.. రూ.1.30 లక్షల దిశగా తులం బంగారం ధర పసిడి కాంతులతో మార్కెట్




ధగధగలాడిపోతున్నది. ఆల్‌టైమ్ హై రికార్డుల్లో కదలాడుతున్న బంగారం ధరలు.. రోజుకింత పెరుగుతూపోతున్నాయి. ఈ క్రమంలోనే ఈ ధంతేరాస్ (శనివారం)కు మరింత పెరిగే వీలుందన్న అంచనాలు నెలకొన్నాయి. దీంతో 24 క్యారెట్ 10 గ్రాముల రేటు దేశీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేనివిధంగా రూ.1.30 లక్షలను తాకవచ్చన్న అభిప్రాయాలైతే గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. వచ్చే ఏడాది మొదట్లోనే రూ.1.50 లక్షలకు చేరవచ్చన్న అంచనాలుపసిడి కాంతులతో మార్కెట్ ధగధగలాడిపోతున్నది. ఆల్‌టైమ్ హై రికార్డుల్లో కదలాడుతున్నబంగారంధరలు.. రోజుకింత పెరుగుతూపోతున్నాయి. ఈ క్రమంలోనే ఈ ధంతేరాస్ (శనివారం)కు మరింత పెరిగే వీలుందన్న అంచనాలు నెలకొన్నాయి. దీంతో 24 క్యారెట్ 10 గ్రాముల రేటు దేశీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేనివిధంగా రూ.1.30లక్షలనుతాకవచ్చన్నఅభిప్రాయాలైతేగట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. నిజానికి గత ఏడాది ముగింపుతో చూస్తే.. ఈ ఏడాదిలోఇప్పటిదాకారేట్లు ాదాపు 50 శాతం పుంజుకున్నాయి.2022 నుంచి గమనిస్తే.. ఏకంగా 140 ఎగబాకడం గమనార్హం. ఇక కొందరు ఎక్స్‌పర్ట్స్ త్వరలోనే తులం విలువ దేశీయంగా రూ.1.50 లక్షలకువెళ్తుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అయితే కరెన్సీ సంక్షోభమో,భౌగోళికంగా-రాజ కీయంగాతీవ్రఉద్రిక్తకర పరిస్థితులో ఏర్పడితే తప్ప.. ఈ ధంతేరాస్‌కు లేదాఈపండుగ సీజన్‌లో బంగారం ధర భారతీయ మార్కెట్‌లో తులం రూ.1.50లక్షలనుదాటదని మార్కెట్‌నిపుణులుచెప్తున్నారు. ఈసారికైతే 24 క్యారెట్ 10 గ్రాముల రేటు రూ.1,26,000-1,28,000 శ్రేణిలోనే ఉంటుందని అంచనా వేస్తున్నారు.మెజారిటీ దేశాల ఓటు బంగారానికే..మొండికేస్తున్న ద్రవ్యోల్బణం, స్థిరత్వం లోపించిన కరెన్సీ-స్టాక్ మార్కెట్లు, దేశాల మధ్య పెచ్చుమీరుతున్న రక్షణాత్మక ధోరణులు, గణనీయమైన డిజిటల్ మార్పులు ఇదీ.. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రం. అయితే వీటన్నింటికీ ఇప్పుడు మెజారిటీ దేశాలు పరిష్కారంగా చూస్తున్నది ఒక్క బంగారాన్నే. అవును.. ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు కూడబెడుతున్న పసిడి నిల్వలే ఇందుకు నిదర్శనం. గోల్డ్ రిజర్వులు పెంచుకుంటే భవిష్యత్తుకు ఢోకా లేదన్న అభిప్రాయమే దీని వెనుక కారణంగా కనిపిస్తున్నది. ప్రస్తుత పరిస్థితులూ అందుకు తగ్గట్టుగాను ఉంటుండటం గమనార్హం. ఇప్పుడు ప్రపంచ శక్తిగా మారాలంటే.. ఆయుధ సంపత్తి కాదు.. ఆర్థిక పరిపుష్టే మార్గం. అందుకు బంగారమే దగ్గర దారిగా మారుతున్నది మరి.ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) వివరాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంగారం నిల్వల్లో 8 దేశాల వద్దే 20 శాతం ఉన్నది. ఇది 25 వేల టన్నులకు సమానం.యూరోపియన్ యూనియన్‌లోనే పెద్ద ఎత్తున గోల్డ్ రిజర్వులు. జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ దేశాల సెంట్రల్ బ్యాంకుల వద్దే 8 వేల టన్నులకుపైగా పుత్తడి నిక్షిప్తం.అగ్రరాజ్యం అమెరికా సెంట్రల్ బ్యాంకైన ఫెడ్ రిజర్వ్ వద్ద 8,133 టన్నుల బంగారం. ప్రపంచంలోని మరే దేశం కూడా దీనికి దరిదాపుల్లో లేకపోవడం గమనార్హం.భారతీయ రిజర్వ్ బ్యాంక్ దగ్గర సుమారు 900 టన్నుల పుత్తడి నిల్వలు. ప్రపంచ దేశాల్లో బంగారాన్ని అత్యధికంగా కొంటున్న ప్రజలు భారతీయులే. ఆ తర్వాత చైనీయులు.డిసెంబర్ కాంట్రాక్ట్‌కుగాను మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌పై బంగారం ధర రూ.1,22,284 పలికింది. దీని ఆధారంగా సమీప భవిష్యత్తులో పసిడి ధరలు పైపైకేనన్న సంకేతాలు.గత నెలలో భారతీయ గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి 902 మిలియన్ డాలర్లు రాక. ఆగస్టుతో పోల్చితే 285 శాతం పెరిగినట్టు డబ్ల్యూజీసీ చెప్తున్నది. అమెరికా, బ్రిటన్, స్విట్జర్లాండ్ తర్వాతి స్థానం భారత్‌దే.గోల్డ్ ఈటీఎఫ్‌ల నిర్వహణలోని ఆస్తుల విలువ రూ.90,000 కోట్లను దాటిపోయింది. ఇతర మార్కెట్ల ఒడిదొడుకుల మధ్య ఇన్వెస్టర్లకు రక్షణాత్మక సాధనంగా గోల్డ్ ఈటీఎఫ్‌లు.తులం బంగారం రూ.1,27,950దేశీయ మార్కెట్‌లో తులం మేలిమి బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.1,27,950 పలికింది. సోమవారం ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.1,950 ఎగిసింది. అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతల మధ్య ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పసిడి వైపునకు మళ్లిస్తున్నారని మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. దీంతో డిమాండ్ పెరుగుతున్నట్టు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇక కిలో వెండి ధర ఈ ఒక్కరోజే రూ.7,500 ఎగసింది. దీంతో రూ.1,79,000గా నమోదైంది. సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమల నుంచి కూడా వెండికి ఆదరణ కనిపిస్తున్నది. పండుగ సీజన్ సెంటిమెంట్ కూడా తోడవుతున్నట్టు వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం రేటు రూ.1,25,400, 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.1,14,950గా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 4,096.64 డాలర్లు, సిల్వర్ 51.99 డాలర్లు పలుకుతున్నాయి.

## ట్రంప్ ఎఫెక్ట్.. హెచ్-1బీ ఉద్యోగాల విషయంలో టీసీఎస్ కీలక ప్రకటన




దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక ప్రకటన చేసింది. హెచ్-1బీ వీసా ఉద్యోగులపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటున్నట్లు స్పష్టం చేసింది. ేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక ప్రకటన చేసింది. హెచ్-1బీ వీసా ఉద్యోగులపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటున్నట్లు స్పష్టం చేసింది. స్థానిక ఉద్యోగుల నియామకాలపైనే దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు టీసీఎసీఈఓ కె.కృతివాసన్ ఓ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు.అమెరికాలోని టీసీఎస్ సంస్థలో ప్రస్తుతం సరిపడా హెచ్-1బీ ఉద్యోగులు ఉన్నట్లు చెప్పారు. 32,000 నుంచి 33,000 మంది ఉద్యోగులు ఉన్నారన్నారు. అందులో దాదాపు 11 వేల మంది హెచ్-1బీ వీసాపైన వచ్చినవారేనని తెలిపారు. ఇక ఈ ఏడాది ఇప్పటికే భారత్ నుంచి దాదాపు 500 మందిని ఈ వీసాలపై అమెరికాకు పంపినట్లు వివరించారు. ఈ ఏడాది హెచ్-1బీ వీసా కింద కొత్త నియామకాలు చేపట్టే ప్రణాళిక లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్-1 వీసాల సదుపాయం కూడా ఉందని.. అవి హెచ్-1బీని భర్తీ చేయలేవని వెల్లడించారు.అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంఎభారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ట్రంప్ చర్య భారతీయులపై తీవ్ర ప్రభావం పడనుంది.భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్-1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపారకార్యకలాపాలుసాగి స్తున్నా యి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆతర్వాతటాటాకన్సల్టె న్సీరెం డోస్థానంలో నిలిచి ంది.యూఎస్ సిటిజన్‌షిప్‌అండ్‌ఇమ్మిగ్రేష న్‌సర్వీసె స్‌డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు10,044హెచ్-1బీవీసా లనుఉపయోగించింది.ఆతర్వాతటీసీఎస్5,505,మైక్రోసా ఫ్ట్(5, 189),మెటా (5,12 3), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్(2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్-1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్-1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

## క్రోమ్ యూజర్లకు గూగుల్ గుడ్‌న్యూస్.. నోటిఫికేషన్లకు చెక్‌పెట్టేలా సరికొత్త ఫీచర్..!



టెక్ దిగ్గజం గూగుల్ యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. కంపెనీకి చెందిన క్రోమ్ బ్రౌజర్‌లో సరికొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది. కొత్తగా స్మార్ట్ అలర్ట్ కంట్రోలర్ ఫీచర్‌ను జోడించినట్లు వెల్లడించింది. ఈ ఫీచర్ యూజర్లు చాలాకాలంగా ఇంటరాక్ట్ అవ్వని వెబ్‌సైట్ల నుంచి వచ్చే నోటిఫికేషన్‌లను ఆటోమేటిక్‌గా ఆఫ్ చేయనున్నది. టెక్ దిగ్గజం గూగుల్ యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. కంపెనీకి చెందిన క్రోమ్ బ్రౌజర్‌లో సరికొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది. కొత్తగా స్మార్ట్ అలర్ట్ కంట్రోలర్ ఫీచర్‌ను జోడించినట్లు వెల్లడించింది. ఈ ఫీచర్ యూజర్లు చాలాకాలంగా ఇంటరాక్ట్ అవ్వని వెబ్‌సైట్ల నుంచి వచ్చే నోటిఫికేషన్‌లను ఆటోమేటిక్‌గా ఆఫ్ చేయనున్నది. బ్రౌజింగ్‌లో తరుచూ అంతరాయం కలిగించే అనవసరమైన పాప్ అప్ వార్నింగ్స్‌ను తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. ఈ అప్‌డేట్‌ను ఆండ్రాయిడ్, డెస్క్‌టాప్ వెర్షన్‌లో విడుదల చేయనున్నది. క్రోమ్ ప్రస్తుతం ప్రైవసీ టూల్స్‌ను మరింత మెరుగుపరుస్తుంది.కొత్త ఫీచర్ విషయానికి వస్తే.. ఈ ఫీచర్ క్రోమ్ సేఫ్టీ చెక్ సిస్టమ్‌లో భాగమని బ్లాగ్‌పోస్ట్‌లో గూగుల్ పేర్కొంది. వెబ్‌సైట్స్‌ల నుంచి కెమెరా, లొకేషన్ వంటి అనుమతులను తొలగించింది. తాజాగా నోటిఫికేషన్ అనుమతిని ఆటోమేటిక్‌గా రద్దు అవుతాయి. ఇంటర్నల్ క్రోమ్ డేటా.. ఒకశాతం కంటే తక్కువ మంది వినియోగదారులు వాస్తవానికి వెబ్ నోటిఫికేషన్‌లతో ఇంటరాక్ట్ అవుతున్నారని పేర్కొంది. క్రోమ్ తాజాగా యూజర్ సౌలభ్యం కోసం ఆటోమేటిక్ నోటిఫికేషన్ నియంత్రణలను అమలు చేస్తోంది. ఈ మార్పు అన్ని వెబ్‌సైట్‌లకు సమానంగా వర్తించదని గూగుల్ స్పష్టం చేసింది. తక్కువ యూజర్ ఎంగేజ్‌మెంట్ ఉన్న.. హై నోటిఫికేషన్ అవుట్‌పుట్ ఉన్న సైట్‌లకు మాత్రమే నోటిఫికేషన్లు నిలిపివేయబడతాయని పేర్కొంది. వెబ్ యాప్‌లుగా యూజర్ ఇన్‌స్టాల్ చేసిన వెబ్‌సైట్‌ల నుంచి నోటిఫికేషన్‌లు ప్రభావితం కావని చెప్పింది. ఒక సైట్ నుంచి అనుమతులు రద్దు చేయబడితే..క్రోమ్‌ఈవిషయాన్నియూజర్లకుతెలియజేస్తుం ది.ఖవిని యోగదారులు ప్రైవసీకి వెళ్లడం, వెబ్‌సైట్లను తిరిగి ఓపెన్ చేసిన సందర్భంలో మళ్లీ నోటిఫికేషన్‌ను తిరిగి ప్రారంభించవచ్చని పేర్కొంది. ఈ ఫీచర్ పూర్తిగా వినియోగదారుల నియంత్రణలోనే ఉంటుందని చెప్పింది. వినియోగదారులు మార్పును కోరుకోకపోతే ఆటోమేటిక్‌గారివోక్సేషన్‌ఫీచర్‌ను కూడా పూర్తిగా నిలిచిపివేయవచ్చని చెప్పింది. ఫీచర్ టెస్టింగ్ సమయంలో నోటిఫికేషన్ ఓవర్‌లోడ్ గణనీయంగా తగ్గిందని.. యూజర్ క్లిక్స్‌పై ఎలాంటి ప్రతికూల ప్రభావంలేదని గూగుల్ చెబుతున్నది. ఆసక్తికర విషయం ఏంటంటే.. తక్కువ నోటిఫికేషన్స్ పంపే వైబ్‌సైట్స్ యూజర్ ఎంగేజ్‌మెంట్‌ను పెంచాయని.. దీనర్థం ఈ ఫీచర్ వినియోగదారులకు ఉపశమనం కలిగించడమే కాకుండా వెబ్‌సైట్‌లను మరింత ఆలోచనాత్మకంగా నోటిఫికేషన్‌లను పంపేలా ప్రోత్సహిస్తుందని గూగుల్ చెప్పుకొచ్చింది.



# మతి పోగొడుతున్న అందాల జాన్వీ


అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది. కానీ ఇప్పటి వరకు అక్కడ ఏ ఒక్క సినిమాతో హిట్ కొట్టలేక పోయింది. అయినా కూడా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎప్పుడు వార్తల్లో నిలుస్తూ పెద్ద హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో ఎన్టీఆర్ కు జోడీగా 'దేవర' సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు మరో వైపు రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబో మూవీలో కూడా నటిస్తున్న విషయం తెల్సిందే. ఒకే సారి టాలీవుడ్ లో రెండు పెద్ద సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు ముందు ముందు బాలీవుడ్ లో కూడా హిట్ కొట్టాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసింది. విభిన్నమైన డ్రెస్ లో జాన్వీ కపూర్ కన్నుల విందు చేసింది. నడుము అందం చూపిస్తూ, క్లీవేజ్ షో చేసిన ముద్దుగుమ్మ షో కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇలాంటి ఫోటో షూట్స్ కారణంగానే ఇన్నాళ్లు వార్తల్లో నిలుస్తోంది. అంతే కాకుండా హీరోయిన్ గా వరుస ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు దక్కాల్సిన ఆఫర్లు ఇన్నాళ్లు దక్కలేదని కూడా కొందరు అంటున్నారు. ఎన్టీఆర్ తో చేస్తున్న దేవర సినిమాను సెప్టెంబర్ లో విడుదల చేయబోతున్నారు. ఎన్టీఆర్ తో జాన్వీ కపూర్ దేవర 2 లో కూడా కనిపించబోతున్న విషయం తెల్సిందే. రామ్ చరణ్, జాన్వీ కపూర్ ల జోడీ కోసం మెగా ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.






# నీలిరంగు చీరలో అందాల అనసూయ

సోషల్ మీడియా యుగంలో తెలుగమ్మాయిలు కూడా గ్లామర్ షో విషయంలో తగ్గేది లే అంటూ హాట్ హాట్ అందాలతో సందడి చేస్తున్నారు. ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా అందాల ఫోటోలని అప్ లోడ్ చేస్తూ ఫ్యాన్స్ కి కావాల్సినంత ట్రీట్ ఇస్తున్నారు. బుల్లితెర మహారాణులు సైతం గ్లామర్ షోకి సై అంటున్నారు. వీరికి రోల్ మోడల్ ఎవరంటే వెంటనే యాంకర్ అనసూయ అని చెబుతారు. టెలివిజన్ పై యాంకరింగ్ అంటే అనసూయకి ముందు, అనసూయ తర్వాత అని చెప్పొచ్చు. అంతకు ముందుకి మాటలతో గారడీ చేసే యాంకరమ్మలు తరువాత అందంతో ఆకర్షిస్తూ కుర్రాళ్ళు కూడా టీవీలకి అతుక్కుపోయేలా చేస్తున్నారంటే అనసూయ వేసిన పునాది అని చెప్పాలి. ఈ బ్యూటీ జబర్దస్త్ తో యాంకర్ గా కెరియర్ స్టార్ట్ చేసింది. కామెడీ షోకి కాస్తా కలర్ ఫుల్ షోగా బాగా పాపులర్ కావడానికి అనసూయ అందం కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. ఆ షో అనసూయకి స్టార్ ఇమేజ్ తీసుకొచ్చింది. ఆమె దారిలో తరువాత రష్మీ గౌతమ్ అడుగుపెట్టి సక్సెస్ అయ్యింది. బుల్లితెర నుంచి అనసూయ క్షణం మూవీతో బిగ్ స్క్రీన్ లోకి అడుగుపెట్టి అక్కడ కూడా సక్సెస్ అయ్యింది. రంగస్థలం, పుష్ప సినిమాలు అనసూయని ఏకంగా స్టార్ యాక్టర్ గా మార్చేశాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో మంచి డిమాండ్ ఉన్న క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అనసూయ మారిపోయింది. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యామిలీ వెకేషన్ ఫోటోలతో పాటుగా తన హాట్ హాట్ ఫోటోషూట్ లని షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతాయి.. తాజాగా నీలిరంగు చీర కట్టుకొని అనసూయ దిగిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో ఆమె అందం కుర్రాళ్ళ మనసులని కొల్లగొట్టే విధంగా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇక ఫోటోలపై అనసూయ ఇంటరెస్టింగ్ స్టోరీ కూడా రాసింది, ఒక మహిళగా నన్ను నేను ప్రేమించుకుంటున్నాను. ఒక మహిళగా నన్ను చూసి నేను గర్వపడుతున్నాను. ఒక మహిళగా నన్ను చూసుకొని నేను చాలా ఎగ్జైట్ కి గురవుతున్నాను అంటూ రాసింది.



# క్లీవేజ్ షో మెరుపుల కపూర్ బ్యూటీ






2019 లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ తో కెరీర్ ను ప్రారంభించిన ఆకాశ రంజన్ కపూర్ ఆ తర్వాత బుల్లితెర మరియు వెండి తెరపై తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉంటారు. హీరోయిన్ గా ఈ అమ్మడి సినీ కెరీర్ ఆశించిన స్థాయిలో సంతృప్తికరంగా లేదు. కానీ సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు మాత్రం ఈమెను స్టార్స్ పక్కన నిలుపుతున్నాయి అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి ఆ స్థాయి ఫోటోలను షేర్ చేసింది. ఈసారి క్లీవేజ్ అందాలతో మతి పోగొడుతుంది. ముందుకు వంగి మరీ తన అందాలను నెటిజన్స్ కి చూపిస్తున్న ఆకాశ రంజన్ కపూర్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయి అందంగా ఉన్నా కూడా పాపం ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడం వల్లే ఆఫర్లు రావడం లేదు అంటున్నారు. 2021 లో నెట్ ఫ్లిక్స్ లో వెబ్ సిరీస్ లో నటించడం ద్వారా ఈ అమ్మడు వెబ్ సిరీస్ లో అడుగు పెట్టింది. అక్కడ కూడా ఈ అమ్మడికి మంచి మార్కులు పడ్డాయి. రాబోయే రోజుల్లో ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా నిలవడం ఖాయం అంటూ ఇలాంటి ఫోటోలు చూసినప్పుడు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఎర్రకోక డిజైనర్ బ్లౌజులో కిర్రెక్కిస్తోంది!



పాతికేళ్ల వయసు.. కేవలం ఆరేళ్ల కెరీర్ లో ప్రియాప్రకాష్ వారియర్ సాధించినదేమిటి? అంటే.. నటిగా పరిణతి చెందింది. ఒరు ఆధార్ లవ్ చిత్రంతో మలయాళంలో అడుగుపెట్టిన ఈ బ్యూటీ వింక్ గాళ్ గా పాపులరైన సంగతి తెలిసిందే. ఒకే ఒక్క కన్ను గీటుడు దృశ్యంతో ఈ బ్యూటీ అనంతంగా హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పటికీ ఎప్పటికీ తనను వింక్ గాళ్ అని పిలవనిదే .. ఏదీ ముందుకు సాగదు. అయితే ఈ ఆరేళ్ల కెరీర్ లో ప్రియా ఏం నేర్చుకుంది? అంటే నటిగా వృత్తిపరంగా అలాగే వ్యక్తిగతంగా ఉత్తమంగా మారిందని అభిమానులు అంటున్నారు. మునుపటితో పోలిస్తే తనలో పరిణతి ఎంతగానో పెరిగింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లోను ప్రియా ప్రకాష్ జరంత జోరుగా ఉంది. ఇటీవల బోల్డ్ ఫోటోషూట్లతో యువతరాన్ని ఆకర్షిస్తోంది. గ్లామర్ డాళ్ పాత్రలతో పాటు నటిగా నిరూపించుకునే అవకాశాల కోసం వేచి చూస్తోందట. %ాశ్రీంశీ =ఝు%  - స్టార్ హీరోయిన్ బేబి బంప్ని దాస్తోంది! ప్రియా ప్రకాష్ ఓవైపు పెద్ద తెర అవకాశాలు.. మరోవైపు ఓటీటీ అవకాశాల్ని ప్రియా ఒడిసిపట్టుకుంటోంది. ఇంతకుముందు యువహీరో నితిన్ సరసన అంధాధున్ రీమేక్ లో అవకాశం అందుకున్న ప్రియా ప్రస్తుతం టాలీవుడ్ లో అవకాశాల కోసం వేచి చూస్తోంది. ఇంతలోనే ప్రియా స్టన్నింగ్ క్యాచీ ఫోటోషూట్లు నెట్ ని షేక్ చేస్తున్నాయి. తాజాగా ప్రియా షేర్ చేసిన ఫోటోగ్రాఫ్ ఎంతో ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. డిజైనర్ బ్లౌజ్, రెడ్ శారీలో ప్రియా ఎంతో ట్రెడిషనల్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332